అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
ఆదివారం 23 ఏప్రిల్ 2023



దళారులకు ధాన్యం అమ్మొద్దు

నవతెలంగాణ- ఆలేరురూరల్



దళారులకు ధాన్యం అమ్మి రైతు మోసపోవద్దని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొల్లూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతూ ప్రభుత్వం గన్ని బ్యాగుల కొరత ఉండకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పాల సెంటర్ చైర్మెన్ గాజుల దశరథ ,నాయకులు యాదగిరి ,సతీష్ ,రూపయ, యాదగిరి మహిళలు తదితరులు పాల్గొన్నారు..

ఉష్ణోగ్రతలు

	గరిష్ట	కనిష్ట
నల్లగొండ	38.0	21.4
సూర్యాపేట	39.9	29.3
యాదాద్రిభువనగిరి	40.2	23.0

చేతికందిన పంట నీటిపాలు

- ఉరుములు,మెరుపులతో కూడిన వర్షం
- ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- ఆందోళనలో అన్నదాతలు

నవతెలంగాణ-తుంగతుర్తి

శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.అకాల వర్షాలతో ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాల్లో ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి.దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఉరుములు మెరుపులతో శుక్రవారం రాత్రి 9 గంటలకు మొదలైన వాన సుమారు గంట పాటు కురిసింది. రెక్కలు ముక్కలు చేసుకుని ఎన్నో ఆశలతో ఆరుగాలం కష్టించి పండించిన పంటలపై వరుణదేవుడు రైతన్నల ఆశలపై నీళ్లు చల్లాడు.రాత్రనక, పగలనక ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చిందని సంబరపడే లోపు అనుకోకుండా కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని చూసి అన్నదాతలు ఏం చేయాలో తెలియక ఆవేదన చెందుతున్నారు.మండల వ్యాప్తంగా 20ఐకేపీ,మూడు పీఏసీఎస్ కేంద్రాలను ప్రారంభించారు.కానీ కొనుగోలు మరిచారు.ఇప్పటివరకు కేవలం నాలుగు ఐకెపి కేంద్రాలలో మాత్రమే ధాన్యం కొనుగోలు ప్రారంభించారు.ప్రతిఐకేపీ కేంద్రంలో దాదాపు 100 ధాన్యం రాశులు ఉన్నాయని,అధికారులు చర్యలు తీసుకొని కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అకాల వర్షాలు వస్తే ఇబ్బందులు ఉంటాయని అడిగినా కూడా అధికారులు టార్పాలిన్లు సరఫరా చేయలేదని రైతులు వాపోతున్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 10 రోజులు అయినప్పటికీ కేవలం 2000 క్వింటాళ్లు మాత్రమే ధాన్యం కొనుగోలు చేసింది.తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందా? లేక రైతులపైనే భారం వేస్తుందా? అనేది తెలియాల్సి ఉంది.మండలపరిధిలోని దేవునిగుట్ట ఐకేపీ కేంద్రం గుట్టపై ఏర్పాటు చేశారు.అకాల వర్షం చేత ఐదుగురు రైతులకు చెందిన దాదాపు



3 ట్రాక్టర్ల ధాన్యం గుట్టపై నుండి కిందిదాకా వర్షానికి వరదనీటిలో కొట్టుకపోవడం జరిగిందని రైతులు కన్నీరు మున్నీరుగా విలపించారు.నీళ్లలో కొట్టుకుపోయిన ధాన్యానికి కూడా అధికారులు నష్టపరిహారాన్ని అందించాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు.

పంటనష్టం చెల్లించాలి

కౌలురైతు- గుండగాని సూర్యప్రకాష్(గానుగుబండ)

నవతెలంగాణ తుంగతుర్తి.కౌలు రైతు

అకాల వర్షం వల్ల నష్టపోయిన కౌలు రైతులకు కూడా ప్రభుత్వం పరిహారం చెల్లించాలి.పది ఎకరాల భూమి కౌలుకు తీసుకొని వరి పంటపండించి,ధాన్యాన్ని ఐకేపీ కేంద్రంలో పోశారు.టార్పాలిన్లు లేక బస్తాలతో చేసిన పట్టాలు కొనుగోలు చేసి ధాన్యం కుప్పలపై కప్పిన,ఈదురు గాలికి ఎగిరి పడడంతో వరిధాన్యం తడిసింది.దాదాపు రూ.2 లక్షల వరకు అప్పులు తీసుకొచ్చి సాగు చేశాం.కౌలు ఎలా కట్టాలో తెలియడం లేదు.ప్రభుత్వం కౌలు రైతులను పరిగణలోకి తీసుకొని పంట నష్టం నేరుగా కౌలు రైతుల బ్యాంకు అకౌంట్‌లో జమ చేయాలి.

ఈదురుగాలుల వర్షానికి కూలిన కోళ్ల ఫారం

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలంలో శుక్రవారం రాత్రి విసిన ఈదురు గాలుల వర్షానికి కోళ్ల ఫారం కూలిపోయిన సంఘటన ఎస్. లింగోటం గ్రామంలో జరిగింది.శుక్రవారం రాత్రి ఒక్కసారిగా ఈదురు గాలులతో అకాల వర్షం పడింది. గాలుల దాటికి కోళ్ల ఫారం కూలిపోయింది.అందులో ఉన్న 300 కోళ్లు చనిపోయాయి.దీనితో రైతుకు కన్నీరు మిగిలింది. అదే విధంగా దండు మల్కాపురం గ్రామంలో గొర్రెలపై ప్రహరీ గోడ కూలి 20గొర్రెలు మృతిచందాయి..మరి కొన్ని గొర్రెలు గాయపడ్డాయి. గొర్రెల కాపరిని ఆదుకోవాలని యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు అయోధ్య యాదవ్ కోరారు.



మహిళ సంక్షేమం, సాధికారతకు అధిక ప్రాధాన్యత

- అవార్డు అందుకున్న ఏపూర్ సర్పంచ్, కార్యదర్శికి అభినందనలు
- రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మహిళా సంక్షేమం, సాధికారతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంట కండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.గ్రామపంచాయతీలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు పరుచుటలో ప్రత్యేక చొరవ చూపినందుకు మండల పరిధిలోని ఏపూర్ గ్రామపంచాయతీకి జాతీయ ఉత్తమ



గ్రామపంచాయతీ అవార్డు పొందిన సందర్భంగా మంత్రి ఏపూరు సర్పంచ్ సానబోయిన రజిత సుధాకర్, కార్యదర్శి ఉమా రాణిని శనివారం అభినందించారు.సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో సర్పంచ్, కార్యదర్శులను శాలువా, పూలబొకేల తో సన్మానించారు.తాను దత్తత తీసుకున్న గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాకుండా జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన సర్పంచ్ గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మహిళలు చైతన్యవంతులు కావాలని, అన్ని రంగాలలో రాణించాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రజిత సుధాకర్ గ్రామానికి ప్రత్యేక నిధులతో పాటు అన్ని రకాలుగా సహకరించిన మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, పీఏసీఎస్‌చైర్మెన్ కొనతం సత్యానారాయణరెడ్డి, తూడి నర్సింహారావు,మర్ల చంద్రారెడ్డి, బొల్లే జానయ్య, బత్తుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని కళ్లాల వద్దే శుభ్రపర్చుకొని మార్కెట్‌కు తీసుకురావాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు కోరగోని లింగస్వామి, కొయ్యడ సైదులుగౌడ్, బండమీది మల్లేశం, కామిశెట్టి శైలజ, సుల్తాన్ రాజు, ఆలె నాగరాజు, సంఘం ఉపాధ్యక్షులు చెన్నగోని అంజయ్యగౌడ్, డైరెక్టర్లు గుండెబోయిన రూపమ్మ, పబ్బతి వెంకటయ్య, దొడ్డి శ్రీశైలం, దుబ్బాక శశిధర్‌రెడ్డి, పానుగోతు సూర, దౌడి బాలరాజు, మార్కెట్ మాజీ చైర్మెన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కొత్త పర్వతాలుయాదవ్, ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, ఎంఏఓ ఎం.నాగరాజు, సంఘం కార్యదర్శి ఎరుకలి రమేశ్, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

- ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు
- శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ తదితరులు

నవతెలంగాణ-నల్లగొండ

పవిత్ర రంజాన్ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద ముస్లీంలు శనివారం సామూహిక ప్రార్థనలు చేశారు. ముస్లీం మత పెద్ద ఎహాసానుద్దీన్ ఆధ్వర్యంలో నమాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు హాజరై ముస్లీంలకు రంజాన్ ముబారక్ తెలిపారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జడ్పీ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, ఎస్పీ కే.అపూర్వరావు, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్గౌడ్, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి, గుమ్మల మోహన్‌రెడ్డి, ఆర్కేఎస్ ఫౌండేషన్ చైర్మెన్, 8వ వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు, పీస్ కమిటీ సభ్యులు హాఫీజాన్, సీపీఐ(ఎం) నాయకులు సయ్యద్ హాశం సలీం, సత్తయ్య, బీఎస్పీ నాయకులు యాదయ్యతో పాటు వివిధ పార్టీల నాయకులు, ముస్లీం మత పెద్దలు హాజరై రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల పండుగలను గౌరవించి నిర్వహిస్తుందన్నారు. అల్లా జిల్లా ప్రజలందరినీ దయతో చూడాలని కోరుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ముస్లింల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు.
అయితే పార్టీల వైరాన్ని మరిచి బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ఇతర పార్టీల నాయకులు అలయ్ బలయ్ తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు స్టేజీపై ఉన్న సమయంలోనే భువనగిరి పార్లమెంట్ సభ్యులు ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రావడంతో ఒక్కసారిగా రాజకీయ రంగు పులుముకునే విధంగా తయారు కాగా పీస్ కమిటీ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాంతి యుతంగా వేడుకలు జరిగేలా చర్యలు తీసుకోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.



నల్లగొండ

ఈద్గ వద్ద భారీ బందోబస్తు

రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డీఎస్పీ నర్సింహారెడ్డి పర్యవేక్షణలో వన్ టౌన్ సీఐ రౌతు గోపి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



మిర్యాలగూడ : రంజాన్ పండుగ వేడుకలు మిర్యాలగూడలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బంగారుగడ్డ ఈద్గా, రైల్వే స్టేషన్, అవంతిపురం ఈద్గాల వద్ద ఉదయం ప్రత్యేక ప్రార్థనలు



మిర్యాలగూడ



హుజూర్‌నగర్

చేశారు. వేలాది మంది ముస్లిం సోదరులు ఈద్గా వద్ద నమాజులు చేసి పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కాంగ్రెస్ మున్సిపల్‌లో లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి ముస్లిం సోదరులకు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. అవంతిపురం ఈద్గాకు అభివృద్ధి కోసం కోటి రూపాయలు నిధులు కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే భాస్కరరావు ప్రకటించారు. మతసామరస్యానికి ప్రతికగా రంజాన్ పండుగని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, రాగిరెడ్డి మంగారెడ్డి, భావనల పాండు, రవి నాయక్, బాబు నాయక్, మున్సిపల్ వైస్ చైర్మెన్ కుర్ర విష్ణు, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, చిలుకూరి బాలు, మైనార్టీ నాయకులు వలిఉల్ల, హఫీజోద్దీన్ పాషా, ఫహిమోద్దీన్ పాల్గొన్నారు.

మతసామరస్యానికి, లౌకికవాదాన్ని కట్టుబడి ఉన్న కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్ : దేశంలో కాంగ్రెస్ మతసామరస్యానికి, లౌకికవాదానికి కట్టుబడి ఉందని నల్లగొండ ఎంపీ నలమాద ఉత్తమకుమార్‌రెడ్డి అన్నారు.శనివారం స్థానిక ఈద్గా వద్ద ముస్లిం మైనార్టీ నాయకులు మరియు ముస్లిములతో రంజాన్ సందర్భంగా ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు.పార్థనలో పాల్గొన్న ముస్లిములందరికీ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్, జాయింట్‌సెక్రెటరీ ఎండి అజీజ్‌పాషా,ఎస్‌కె.మన్సూర్‌అలీ, రహీం, అజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ పండుగ సర్వ మానవ సమానత్వానికి ప్రతీక

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ -మోతె

రంజాన్ పండుగ సామరస్యానికి సర్వ మానవసమానత్వానికి, దాతృత్వానికి ప్రతీక అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు.శనివారం మండలపరిధిలోని మామిండ్లగూడ గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల కుటుంబాలను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా ఉపవాస దీక్షతో క్రమశిక్షణతో దానధర్మాలతో



దాతృత్వం,సామూహిక ప్రార్ధనలతో ఐక్యమత్యంగా రంజాన్ పండుగను జరుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్‌రెడ్డి, మండలకమిటీ సభ్యురాలు ఎస్‌కె.జాన్‌బీ, ఎస్‌కె.గౌస్,జానిమియా, నాగిరెడ్డి,వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ హటావ్..భారత్ బచావ్

- కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

బీజేపీ హటావ్..భారత్ బచావ్ పోరాట రణ నినాదం పద్దునెక్కి దూసుకొని వస్తుందని, ఆ పోరాటంలో ప్రజలు భాగస్వాములు కావాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం అడవిదేవులపల్లి మండలంలో సీపీఐ(ఎం) జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దేశంలో బ్రిటీష్ తరహా పాలన సాగుతోందని, ప్రజల కష్టార్జితంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కంపెనీలను, ప్రజల ఆస్తులన్నీ ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో పెట్టేందుకు మోదీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని తెలిపారు. ఇందు కోసం ఎసెట్ మానిట్యెజేషన్ పైపుల్కెన్‌ను తీసుకొచ్చిందని, దేశంలోని 400 రైల్వేలైన్లు, 100 రైళు విమానాశ్రయాలు, చమురు పైపుల్కెన్లు, జాతీయ రహదారులు, అమ్మకానికి పెట్టింది. కార్మిక వర్గాన్ని నిర్వీర్యం చేసేలా కార్మిక చట్టాల్లో మార్పులు చేస్తూ లేబర్ కోడ్‌లను రూపొందించిందని తెలిపారు. విద్యుత్ సవరణ చట్టం పేరుతో చీకట్లను నింపుతోందని ఉపాధి అవకాశాలు పూర్తిగా లేకుండా పోయాయనీ బ్యాంకింగ్ రంగాన్ని సర్వనాశనం చేసే దిశగా అడుగులు వేస్తోందన్నారు. మోదీ పాలనలోని ఈ లోపాలపై చర్చ జరుతుందనే భావన కలిగినప్పుడల్లా మందిర్, మసీదు, హిందూ, ముస్లిం అంటూ తమ మతతత్వ అమ్ముల



పొదిలోని అస్త్రాలను ప్రయోగిస్తూ ప్రజల మధ్య మత చిచ్చు పెడుతోందని విమర్శించారు. మండల కేంద్రంలో ఉన్న ముఖ్యమైన సమస్యలు సత్రశాల కృష్ణా నదిపై బ్రిడ్జ్ వంతెన ఏర్పాటు చేయాలని, పోడు భూములకు పట్టాలి ఇవ్వాలి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం, మండల కేంద్రంలో సొంత భవనాలు ఏర్పాటు చేయాలి కోరారు.
ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జటంగి సైదులు, వినోద్ నాయక్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పాపానాయక్, ప్రతాపరెడ్డి, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్ర శంకర్‌నాయక్, సీపీఐ(ఎం) నాయకులు సైదా నాయక్, శివ నాయక్ కోటిరెడ్డి, బాల సైదులు, రాంబాబు హనుమంతు, రామాంజనేయులు రంగానాయక్, సాంబయ్య, రామ తులసమ్మ, అనసూయమ్మ కుమారి తదితరులు పాల్గొన్నారు.



.ఈద్గా ప్రహరి గోడ నిర్మాణం నిధుల మంజూరు చేయాలని వినతి

నవతెలగాణ -యాదగిరిగట్టు

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మైనార్టీ సోదరులు యాదగిరిగట్టు ఎమ్మెల్యే నివాసంలో శనివారం ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డిని కలిసి ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణానికి నిధుల మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు. అదేవిధంగా మైనార్టీ సోదరులందరికీ స్వీటు తినిపించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

నవతెలంగాణ -మోటకొండూర్

మండలంలోని అమ్మనబోల్, మాటూర్ గ్రామాల్లో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఎంపీపీ పైళ్ళ ఇందిరా సత్యనారాయణ రెడ్డి, జెడ్పీటీసీ పల్లా వెంకట్ రెడ్డి, ఆలేరు సింగిల్ విండో చైర్మెన్ మొగుల గాని మల్లేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్, డైరెక్టర్లు, సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామబిఆర్ఎస్అధ్యక్షులు, వార్డ్ మెంబర్స్, రైతులు పాల్గొన్నారు.

అధైర్య పడకండి, ప్రతి రైతు ధాన్యం కొనుగోలు చేస్తాం

- కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు భరోసా కల్పించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రైతులు అధైర్య పడవద్దని, ప్రతి రైతు ధాన్యం కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి జిల్లాలో ఆకాల వర్షం అక్కడక్కడా కురిసిన నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పరిస్థితులు అంచనా వేయడానికి జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు కొనుగోలు కేంద్రాలు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వినయ్ క్రిష్ణా రెడ్డి శనివారం నల్లగొండ మండలం పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అధైర్య పడ వద్దని, ధాన్యం కొనుగోలుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని భరోసా కల్పించారు. అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు నల్లగొండ మండలం చందనపల్లి, రెడ్డిబావి పీఏసీఎస్ కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్‌తో పాటు, సీనియర్ అధికారులు డీఆర్‌డీఓ, డీఎస్ఓ, డీఎం, ఆర్డీఓలు, తహశీల్దార్ లు పర్యటించి కొనుగోళ్లకు ఇబ్బందులు కలగకుండా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో శుక్రవారం రాత్రి ఆకాల వర్షానికి అక్కడక్కడా కొంత మొత్తంలో వరి ధాన్యం తడిసిందని అన్నారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాల వారిగా ప్రతి నిత్యం కొనుగోళ్ళపై సమీక్షిస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు నుండి మిల్లులకు పంపే వరకు, మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసే వరకు పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు.



ఆకాల వర్షాల నేపథ్యంలో మిల్లర్‌లు, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్‌లు, మిల్లర్‌లతో సమావేశం ఏర్పాటు చేసి ఆకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలుకు సహకరించాలని కోరినట్లు తెలిపారు. వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం సురక్షితంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజూ సరాసరి 10 వేల నుండి 12 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

నవతెలంగాణ-చండూర్

మున్సిపల్ కేంద్రంలో రంజాన్ పండుగ పురస్కరించుకుని ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. హిందువులు, ముస్లిం సోదరులు ఒకరికొకరు కౌగిలించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చండు మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, సిఐ అశోక్ రెడ్డి, ఎస్సై నవీన్ కుమార్, కౌన్సిలర్లు, పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తడిచిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

- రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఆందోళన చేస్తాం
- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు

కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షానికి తడిచిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వ బాధ్యత వహించి మద్దతు ధరతో కొనుగోలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు ధాన్యం కొలుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం పూర్తిగా తడవడంతో తేమశాతం పెరగడంతో పాటు రాసి కింది భాగంలో ఉన్న ధాన్యము పూర్తిగా ముల్కెత్తి రైతు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని తేమ, తాలు పేరుతో ధాన్యమును కొనుగోలు చేయకుండా రోజుల తరబడి రైతులను రాశుల వద్ద పడి కాపులు కాపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో అధికారులు రైతులకు పట్టాలను అందుబాటులో ఉంచకపోవడంతో వర్షాలు పడిన సమయంలో తరచడంతో పాటు ధాన్యం కొట్టకపోయే ప్రమాదం ఉందన్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యం వర్షానికి తడిచిన ధాన్యాన్ని తాలు , తేమ షరతులను విధించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మిరియాల భరత్, సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, మండల నాయకులు యసరాని శ్రీను, సాగర్ల మల్లేష్, పగడాల కాంతయ్య, వడ్లమూడి హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో శనివారం చలివేంద్రం ప్రారంభించారు. ఆరెగూడెం గ్రామానికి చెందిన పేర్వారం అంకమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు, సీపీఐ(ఎం) నాయకులు రాములు ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రంను పెద్ద కాపర్తి సర్పంచ్ మర్రి జలేంధర్‌రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్‌లు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు లడే రాములు, బీఆర్ఎస్ నాయకులు అయూరి స్వామి, భాస్కర్, పొట్లపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

మారయ్యకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సంతాపం

నవతెలంగాణ-చండూర్



మహబూబ్ నగర్ ఎస్పీ కొత్తపల్లి నర్సింహ తండ్రి మారయ్య స్వగ్రామం మండలంలోని కొండాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శనివారం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కొత్తపల్లి మారయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సర్వమత సంప్రదాయాలకు పెద్దపీట

- రంజాన్‌ను అధికారికంగా నిర్వహిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతకు నిదర్శనం
- మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



సర్వమత సంప్రదాయాలకు, ఆచా రాలకు రంజాన్ పర్వదినం పెద్దపీట వేస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు దోహద పడ్డాయని ఆయన తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని మీర్ బాగ్ కాలనీలో ముస్లింల మత గురువు మౌలానా ఇంటికి వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రంజాన్ మాసంలో నెల రోజులుగా కఠోరమైన దీక్ష చేపట్టి రంజాన్ పర్వదినం రోజున విడిచి భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగ జరుపుకుంటున్న ముస్లిం సమాజానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. సర్వమత ఆచార వ్యవహారాలను గౌరవించడంలో తెలంగాణా ప్రత్యేకతను చాటు కుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతకు ఇది చక్కటి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, మైనార్టీ నాయకులు కలీం, కౌన్సిలర్లు బషీరుద్దీన్, ఎడ్ల శీను, అభిమన్యు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండా, దండా ఎర్రజెండా

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-దామరచర్ల

పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పోరాడేదే ఎర్ర జెండా అని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. దామరచర్ల సీపీఐ(ఎం) కార్యాలయంలో జూలకంటి సమక్షంలో శనివారం అడవిదేవులపల్లి, దామరచర్ల మండలాలకు చెందిన వంద కుటుంబాల వారు సీపీఐ(ఎం)లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సమస్యల పై నిరంతర పోతారుడుతూ ప్రజల పక్షాన నిలిచేది ఎర్ర జెండాలేనని చెప్పారు. ఉమ్మడి దామరచర్ల మండలంలో ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసిన విషయం విదితమే అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్య ఏదైనా దాని పరిష్కారం కోసం తమ వంతు కృషి చేసుస్తున్నట్లు చెప్పారు. అనేక సమస్యలను జిల్లా, రాష్ట్ర అధికారులు, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పట్టుబట్టి పరిష్కారం లభించేలా చేసినట్లు తెలిపారు. అట్టడుగు, బడుగు, బలహీన, హరిజన గిరిజన వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు చెప్పారు. లక్ష్మయ్య, సోమయ్య, శేషిరెడ్డి, రాంరెడ్డి, నర్సయ్యలతోపాటు పలువురు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డీ.మల్లేష్ ,జిల్లా కమిటీ సభ్యులు విరెల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి వినోద్, సీనియర్ నాయకులు పాపానాయక్, దయనంద్, బాల సైదులు తదితరులు పాల్గొన్నారు.





కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం కొండమల్లెపల్లి మండలం చెన్నారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో యుద్ధప్రాతిపదికన ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 25వేల కోట్లతో ధాన్యం కొనుగోళ్లు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఆదేశించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, జడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దాసు నాయక్, మండల ఉపాధ్యక్షుడు రమావత్ శ్రీను, రామావత్ తులిసిరామ్, అబ్బనబోయిన శ్రీను, రామావత్ బీమ్ సింగ్, నేనావత్ శంకర్ నాయక్, రామావత్ లాలూ నాయక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

- వీవోఏల సమ్మెకు జూలకంటి మద్దతు

నవతెలంగాణ-అడవిదేవుపల్లి



వీవోఏల సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఐకేపీ, వీఓఏలు నిరవదిక సమ్మెలో భాగంగా శనివారం ఆరవ రోజు జూలకంటి రంగారెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఐకేపీ వీఓఏల సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలన్నారు. రూ.3,900 వేతనంతో వెట్టి చాకిరి చేస్తున్నారని, చాలీచాలని వేతనంతో కుటుంబ పోషణ భారంగా ఉందని, ప్రభుత్వం చొరవ తీసుకొని కనీస వేతనం 26వేల రూపాయలకి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలలో జ్యోతి, ముని, వినోద, లక్ష్మణ్ , భవాని, వెంకటేష్, నర్మదా, లలిత, చెన్నయ్య, భ్రమరంబ, పుష్ప పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : వీఓఏల సమస్యలను వెంటనే పరిష్కారించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రియదర్శిని మేడి అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో ఆరవ రోజు శనివారం వీఓఏల సమ్మెకు బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రియదర్శిని మేడి మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గ్యార శేఖర్, మండల కోశాధికారి మునుగోటి సత్తయ్య,విఓఏ మండల అధ్యక్షులు ఎదుళ్ల లక్ష్మి, ఉపాధ్యక్షులు గుడిసె పద్మ, బంగాళ వనజ కుమారి, ప్రధాన కార్యదర్శి గుడిసె సువర్ణ, సహాయ కార్యదర్శి పాకల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : చండూరు మండల ఐకేపీ, వీఓఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె శనివారం ఆరోవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మొగుదాల వెంకటేశంగౌడ్, ఆ సంఘం అధ్యక్షులు పీ.యాదగిరి, మానుక అహల్య, పెండ్యాల లలిత, మిట్టపల్లి అరుణ, లెంకల రాణి, బోయపల్లి అమృత, దొంత గోని శశికళ, జక్కులి యాదమ్మ,, ఇడెం పుష్ప కుమారి,మాదగొని అరుణ,పాల్వాయి లక్ష్మిసుగుణ,జట్టి పద్మ,,దోణాల కరుణ, నారపాక నిర్మల తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యానికి మద్దతు ధర చెల్లించండి

- రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్

అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని భేషరతుగా కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల డిమాండ్ చేశారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పండించిన పంట వర్షాలకు తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ముందస్తుగా మేల్కొని ధాన్యాన్ని కొనుగోలు చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదన్నారు. తేమశాతంతో సంబంధం లేకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు వెంకట రంగారెడ్డి, ప్రతినిధులు మర్రి వెంకటయ్య, యానాల కృష్ణారెడ్డి, వంటిపాక కృష్ణ, సాకుంట్ల నరసింహ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-నకిరేకల్



అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని పరిశీలించేందుకు శనివారం నకిరేకల్ తహసిల్దార్ ప్రసాద్ మండలంలోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాటికల్, నోముల ఐకెపి కేంద్రాల్లో కొంతవరకు కాంటావేసిన ధాన్యం తడిసిపోయిందన్నారు. చందంపల్లి, నెల్లిబండ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కాంటాలు వేస్తున్నారని తెలిపారు మూడు నాలుగు రోజులు వర్షాలు ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ ధాన్యానికి ఎప్పటికప్పుడు పట్టాలు కప్పి ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట డిపిఎం మోహన్ రెడ్డి, ఏపిఎం ప్రభాకర్, సీసీలు ఉన్నారు.

నేడు కరపత్రాలు పంపిణీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఈనెల 28న జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ల జాతరకు సంబంధించిన కరపత్రాలను ఎన్జీ కాలేజీలో నేడు ఉదయం 6 గంటలకు మార్నింగ్ వాకర్స్‌కు పంపిణీ చేయనున్నట్లు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఉదయం 10 గంటలకు మునుగోడులో జాతరకు సంబంధించిన కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని ప్రతి ఒక్కరు సకాలంలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

ఎల్‌ఓసీ అందజేత

నాంపల్లి: మండలంలోని జాన్ తండా గ్రామానికి చెందిన సపావత్ ధరంసింగ్‌కు శనివారం 92 వేల రూపాయల ఎల్‌ఓసీని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హైదరాబాదులో తన నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు సపావత్ సర్దార్ నాయక్, నర్సింహులగూడెం సర్పంచ్ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మూడు ఇసుక లారీలపై కేసు నమోదు

నవతెలంగాణ-కేతపల్లి

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక లారీలపై కేసు నమోదు చేశామని కేతపల్లి ఎస్ఐ ఎం. అనిల్‌రెడ్డి తెలిపారు. 65 నెంబర్ జాతీయ రహదారిపై అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని సమాచారం అందడంతో తాము అప్రమత్తమై శనివారం కొర్లపాడు టోల్‌గేట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా నందిగామ నుండి హైదరాబాదుకు ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న మూడు ఇసుక లారీలు పట్టు పడ్డాయని, వాటిపై కేసు నమోదు చేశామని ఎస్సై ఎం.అనిల్ రెడ్డి చెప్పారు. ఇసుకను అక్రమంగా తరలించినట్లు అయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రజక సంఘం పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చిట్యాలటౌన్



జనగామలో ఈనెల 29, 30వ తేదీలలో జరిగే తెలంగాణ రజక వృత్తి దారుల సంఘం రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చెరుకు పెద్దులు కోరారు. చిట్యాల మండల కేంద్రంలో శనివారం సంఘం రాష్ట్ర మహాసభల గోడ పత్రికలు వివిధ ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహాసభల సందర్భంగా 29వ తేదీన జరిపే మహా ప్రదర్శనకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మాజీ జెడ్పీటీసీ మెంబరు పామనుగుల్ల అచ్చాలు, సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు నారబోయ్న శ్రీనివాస్, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఐతరాజు యాదయ్య, జిల్లా నాయకులు ఐతరాజు నర్సింహ, అక్కనపల్లి నాగయ్య రుద్రారపు పెద్దులు, తదితరులు పాల్గొన్నారు.

మేలు రకం వంగడాలతో అధిక దిగుబడులు

నవతెలంగాణ-కేతపల్లి



రైతులు మేలు రకం వంగడాలతో సాగు చేసి అధిక దిగుబడులు పొందాలని నూజివీడు కంపెనీ మార్కెటింగ్ మేనేజర్ శ్రీనివాస్ కోరారు. మండలంలోని బండిపాలెం గ్రామ శివారులో వరిలో అధిక దిగుబడి పొందిన రైతు చెవుకొని రవి పొలం వద్ద వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులతో నూజివీడు కంపెనీ ప్రతినిధులు క్షేత్రస్థాయి ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆ కంపెనీ మార్కెటింగ్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు ఆదాయ దిగుబడులు పెంచుకునేందుకు అధిక దిగుబడులను ఇచ్చే మేలు రకాలైన వంగడాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. తమ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు ఇచ్చిన వంగడాలు చీడపీడలను తట్టుకొని ఈ ప్రాంతంలో అధిక దిగుబడులు ఇస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ పృథ్వి, ఎంఓ సిహెచ్.నాగయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, వివిధ గ్రామాలకు చెందిన రైతు ప్రతినిధులు, డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

సూర్యాపేట :రంజాన్‌పండుగ మత సామరస్యానికి,సర్వ మానవ సమానత్వానికి, దయకు, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని వివిధ వార్డులలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం, మైనార్టీ కుటుంబాలను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, పట్టణ నాయకులు షేక్ సైదులు, ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జహంగీర్, అజయ్, వెంకట్, శంకర్ ,రాము ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.





అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

ఆదివారం 23 ఏప్రిల్ 2023

అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలివ్వాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి నాగేశ్వర్‌రావు కోరారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టు లందరికీ ఇండ్లు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారని, ఆ హామీని అమలు చేయాలని కోరారు. జీతభత్యాలు లేని జీవితం గడుపుతున్న చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి జర్నలిస్టును తెలంగాణ ప్రభుత్వం సహకారించి అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



ఈర్ల అప్పిరెడ్డి సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

ఈర్ల అప్పిరెడ్డి సేవలు చిరస్మరణీయమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నియోజకవర్గ కమీషన్‌దార్ల సంఘం మాజీ అధ్యక్షులు ఈర్ల అప్పిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి వారు పరామర్శించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టియాదగిరిరావు, మట్టపల్లి సైదులు,పట్టణ కార్యదర్శి మిట్టగడుపుల ముత్యాలు, డాక్టర్ మల్లు అరుణ్, డాక్టర్ మనీషా తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి జిల్లాలోని అనేక ప్రాంతాలలో వరి పంట బాగా దెబ్బతిన్నదని తెలిపారు. రాత్రి అకాల వర్షంతో పాటు ఈదురు గాలులు విపరీతంగా వీచడం మూలంగా మామిడి, నిమ్మ పంటలు తీవ్రంగా నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.అనేక గ్రామాలలో భారీ వర్షం మూలంగా ఐకేపీ కేంద్రాల్లో పోసిన ధాన్యం కొట్టుకుపోయిందన్నారు. ఐకేపీకేంద్రాల్లోని ధాన్యానికి ప్రభుత్వమే బాధ్యత వహించి నష్టపరిహారం చెల్లించాలన్నారు. అధికారులు ఐకేపీ కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే ఎగుమతి దిగుమతి చేసే దగ్గర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దాని మూలంగా అకాల వర్షాలు వచ్చినప్పుడు ఐకేపీ కేంద్రాలకు రైతులు తీసుకొచ్చిన వరిధాన్యం ప్రకృతి వైపరీత్యాలకు గురికావాల్సి వస్తుందన్నారు.అన్ని ఐకేపీకేంద్రాల్లో గన్నీబ్యాగుల కొరత లేకుండా చూడాలన్నారు.కాంటాలు వేసిన వెంటనే రైతుల అకౌంట్‌లో డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించాలని కోరారు.



ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలో ఏడేండ్లుగా వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసి ఉచితంగా తాగునీరు, మజ్జిగ అందించడం అభినందనీయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు.శనివారం స్థానిక కోర్టు దగ్గర సినీ హీరో సుమన్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గుండావెంకన్న ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద ప్రజలకు పులిహోర పంపిణీ చేసి మాట్లాడారు.సుమన్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు గుండా వెంకన్న ఏడేండ్లుగా తన అభిమాన నటుడు సుమన్ పేరు మీద వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపెల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు అధైర్య పడొద్దు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



అకాల వర్షాలతో రైతాంగం అధైర్య పడకుండా భరోసా కల్పించాలని జిల్లా అధికార యంత్రాంగాన్ని మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశించారు.ప్రభుత్వం నుండి రైతులకు భరోసా అందించి వారిలో దీమా కలిగించాలని ఆయన కలెక్టర్ వెంకట్రావుకు సూచించారు. శనివారం రాత్రి నుండి కురుస్తున్న అకాల వర్షాలపై కలెక్టర్‌తో మంత్రి ఎప్పటికప్పుడు సమీక్షించారు.తగు సూచనలు అందిస్తున్నారు.ఈ మేరకు ఈ ఉదయం నుండి రంగంలోకి దిగిన కలెక్టర్ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంతో పాటు జాయింట్ కలెక్టర్ మోహన్‌రావు, ఇతర ప్రభుత్వ యంత్రాంగం హుటాహుటిన కొనుగోలు కేంద్రాలకు చేరుకుని రైతులకు భరోసానందిస్తున్నారు.రానున్న రోజుల్లో అకాల వర్షాలు సంభవించే ప్రమాదం ఉన్నందున పిడుగుల బారిన పడకుండా ఉండేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. రైతులు అధైర్యపడవద్దని, ధాన్యం కొనుగోలుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.



మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-కోదాడరూరల్

ముస్లిం,మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.శనివారం పట్టణంలోని పట్టణ ప్రగతి నిధులు 30 లక్షల రూపాయలతో కబరస్థాన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు.అన్ని వర్గాల అభివృద్దే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.మసీదులు, ఈద్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.ముస్లిముల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు.అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలన్నదే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ షఫీ, మైనార్టీ నాయకులు అల్తాఫ్‌హుస్సేన్, షేక్‌నయీమ్, మునీర్‌ఖాన్,కాజాభాయ్, అబ్బు,ఫయాజ్, అతహర్, మహ్మద్, సాధిక్, తదితరులు పాల్గొన్నారు.

భిన్నత్వంలో ఏకత్వానికి తెలంగాణ ప్రతీక

- సర్వమత సంప్రదాయాలకు,ఆచారాలకు పెద్దపీట
- రంజాన్‌ను అధికారికంగా నిర్వహిస్తున్న ఏకైక రాష్ట్రం
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



భిన్నత్వంలో ఏకత్వానికి తెలంగాణ రాష్ట్రం ప్రతీకగా నిలిచిందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు దోహదపడ్డాయని తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక ఈద్గాలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు, మత పెద్దలతో కలసి పండుగ నమాజ్ లో రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్యాయదవ్ లతో కలసి పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మత పెద్ద అత్తార్ మౌలానా ను కలిసి ఈద్ ముబారక్ చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో నెల రోజులుగా కఠోరమైన దీక్ష చేపట్టి రంజాన్ పర్వదినం రోజున విడిచి భక్తి శ్రద్దలతో రంజాన్ పండుగ జరుపుకుంటున్న ముస్లిం సమాజానికి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. యావత్ సమాజం సుఖ శాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ శాంతిసామరస్యాలు ఫరీడ విల్లాలన్న సంకల్పంతో నెల రోజులుగా కఠోర దీక్షలు చేసిన వారి ప్రార్థనలకు అల్లాయే మోక్షం కలిగిస్తారన్న విశ్వాసం ఉందన్నారు. సర్వమత ఆచార వ్యవహారాలను గౌరవించడంలో తెలంగాణా ప్రత్యేకతను చాటుకుందన్నారు.బతుకమ్మ,రంజాన్,క్రిస్మస్ పండుగలను



అధికారికంగా నిర్వహించేది ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే నని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతకు ఇది చక్కటి నిదర్శనమన్నారు. మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మైనార్టీల సమాజాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మహమ్మద్ ప్రవక్తత బోధించిన మార్గాన్ని సుగమం చేస్తూ ప్రపంచ మానవాళి సంతోషంగా ఉండేలా కఠిన, ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ఆచారాలు, సంప్రదాయాలు గౌరవించే విధంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వం తరపున పండుగను పురస్కరించుకుని రంజాన్ తోఫాలు, ఇఫ్తార్ కార్యక్రమాలు ఇవ్వడం జరిగిందని చెప్పారు.ఇఫ్తార్ కార్యక్రమాలు ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తాయన్నారు. నమాజ్ అనంతరం జరిగిన ప్రత్యేక 'దువా'లో మంత్రి పాల్గొన్నారు.తర్వాత ముస్లిం సోదరులు మంత్రిని ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నవతెలంగాణ రిపోర్టర్ జహంగీర్ మంత్రిని కలిసి ఈద్ ముబారక్ చెప్పారు.అనంతరం మంత్రి ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ఈద్ ముబారక్ చెప్పారు. అనంతరం పట్టణంలోని పలు ముస్లిం కుటుంబాల నివాసాలకు వెళ్లి ఆయన సేమియాలు సేవించారు.కుటుంబ సభ్యులతో కలిసి సందడి చేశారు.చిన్నారులు మంత్రితో సెల్ఫీలు దిగారు.ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్‌చైర్మెన్ వెంకట నారాయణగౌడ్, జెడ్పీటీసీ జీడిభిక్షం, మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్ట కిశోర్,బీఆర్‌ఎస్ నేత వై.వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ మైనార్టీ నాయకులు భాషా, తాహేర్‌పాషా,చాంద్‌బాయ్, జహీర్, సయ్యద్ సలీమ్,రఫీ,అజీజ్,తాహేర్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలోని రామన్నగూడెంలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని అదనపు కలెక్టర్ మోహన్‌రావు సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన ధాన్యం కొనుగోలు వద్ద ప్రారంభించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులురాకుండా చూడాలన్నారు.రైతులకు ప్రభుత్వం సూచించిన గిట్టుబాటు ధర రావాలంటే నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలన్నారు.డీఎం రాంపతి మాట్లాడుతూ శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పెద్దగా నష్టం వాటిల్లలేదన్నారు. మండలంలో చిన్నపాటి వర్షమే పడిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గన్నీబ్యాగుల కొరత లేదన్నారు.ఇప్పటివరకు జిల్లాలో 272 ధాన్యం కొనుగోలుకేంద్రాలను



అర్వపల్లిలో...



నాగారంలో...

ప్రారంభించామన్నారు.6 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు.లారీల సమస్య కూడా లేకుండా చేశామన్నారు.కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలిగిన వెంటనే తెలియజేయాలన్నారు.ఆయన వెంట పీఏసీఎస్ ఈఓ రామస్వామి, సిబ్బంది మహేందర్, సైదులు ఉన్నారు.

తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన తహసీల్దార్

నాగారం : మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి తడిసి ముద్దైన ధాన్యాన్ని శనివారం తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రైతులు తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టాలని సూచించారు.రైతులు ఆందోళన చెందొద్దని, ప్రతిగింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు పేరాల యాదగిరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జన్నపాల ఎల్లన్నమాదిగ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట రాజీవ్ నగర్ నుండి రాజకీయంగా ఎదిగి ఉద్యమకారుడిగా ఎన్నో సేవలు అందించిన సేవాతత్పరుడు, జన్నపాల ఎల్లన్న మాదిగ అని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇన్‌చార్జి యాతాకుల రాజన్న మాదిగ అన్నారు.ఐదురోజుల కింద అకాల మరణం చెందగా వారి కుటుంబానికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహాజన సోషలిస్టు పార్టీ మహా జననేత మందకృష్ణ మాదిగ పక్షాన శనివారం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా యాతాకుల రాజన్న మాదిగ, చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ మాట్లాడారు.జన్నపాల ఎల్లన్న మాదిగ జాతికి ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఎంతో సేవ చేశారన్నారు.ఆయన సున్నితమైన మనస్తత్వంతో అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ సమన్వయ పరుస్తూ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.అనంతరం మృతుని చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించి రూ.20వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో చింతజాన్ విల్సన్‌మాదిగ, కనుకుంట్ల వెంకన్నమాదిగ, ఎర్ర వీరస్వామిమాదిగ,బోడ శ్రీరాములు



మాదిగ,మామిడి అంజయ్య మాదిగ,ములకలపల్లి మల్లేష్ మాదిగ, కోడి వెంకటయ్యమాదిగ, ములకలపల్లి రవి,ఈద ప్రవీణ్‌మాదిగ, బొడ్డు విజయ్‌కుమార్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



వాడవాడలా ఎర్రజెండా ఎగురవేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లునాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా వాడవాడల ఎర్రజెండా ఎగరవేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు.శనివారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన ఆ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రపంచ కార్మికులకు విముక్తి చూపించినది ఎర్రజెండా మాత్రమేనన్నారు. పీడిత, తాడిత పేద ప్రజలు ఉన్నంతకాలం కమ్యూనిజం అజేయంగా ఉంటుందన్నారు. ప్రపంచంలో సగభాగం ఎర్రజెండా నాయకత్వంలో పనిచేస్తూ సోషలిస్టు భావాజాలంతో పాలన సాగిస్తుందన్నారు.ఈ దేశంలో దోపిడీ,పీడన, వివక్ష ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని తెలిపారు.ఎర్ర జెండాకు తాత్కాలికంగా కొన్ని ఇబ్బందులు వచ్చినప్పటికీ వాటిని తట్టుకొని నిలబడే సత్తా కమ్యూనిస్టులకే ఉందన్నారు. కార్మిక వర్గం అనేక పోరాటాలు చేసి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను కేంద్రంలో అధికారంలోకి వచ్చినబీజేపీ ప్రభుత్వం రద్దు చేస్తూ కార్మికవర్గానికి తీరని నష్టం కలిగిస్తుందని విమర్శించారు. ప్రజలు సృష్టించిన సంపదను దేశంలో ఉన్న 10 శాతం మంది శత కోటీశ్వరులకు కట్టబెడుతూ ప్రజలపై పెనుభారం మోపుతుందన్నారు. లాభాలలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అక్రమంగా కట్టబెడుతూ ప్రజా సంపదను లూటీ చేస్తుందని విమర్శించారు. కార్మికులందరికీ సంఘటితమై తమ హక్కుల కోసం ఎర్రజెండా నాయకత్వంలో ఐక్యంగా పోరాడాలని కోరారు.మే ఒకటిన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే ఎర్రజెండా కవాత్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి,చెరుకుఏకలక్ష్మి, వన్‌టౌన్ కార్యదర్శి ఎలుగూరి గోవింద్, త్రీటౌన్ కార్యదర్శి మేకనబోయిన శేఖర్ ,పెన్ పహాడ్ మండల కార్యదర్శి రణపంగా కృష్ణ ,చివ్వెంల మండలం బచ్చల కూర రామ్ చరణ్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిల్లపల్లి నర్సింహారావు, ధనియాకుల శ్రీకాంత్, మేకనబోయిన సైదమ్మ, కొప్పుల రజిత, చిన్నపంగనర్సయ్య,పార్టీ పట్టణ, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రఫీ ఆతిథ్యాన్ని స్వీకరించిన మంత్రి

నవతెలంగాణ-సూర్యాపేట

రంజాన్ పండుగ పురస్కరించుకుని శనివారం స్థానిక 13వ వార్డ్‌లోని గాంధీనగర్‌లో వార్డు అధ్యక్షులు షేక్ రఫీ ఆహ్వానం మేరకు నివాసానికి విచ్చేసిన మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్యయాదవ్, వైస్‌ఎంపీపీ జీవన్‌రెడ్డి,బీఆర్‌ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు ఎండి.చాంద్‌పాషా, పెద్దబోయిన జానకిరాములు, నాయకులు శెనగాని రాంబాబు, జలీల్, ముస్లింసోదరులు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ప్లాస్టిక్‌ను వినియోగించొద్దు

నవతెలంగాణ-చివ్వెంల

ప్లాస్టిక్‌ను వినియోగించొద్దని, ప్లాస్టిక్ వినియోగం అవగాహన అవసరమని లక్ష్మీనర్సింహాస్వామి దేవస్థానం చైర్మెన్ కృష్ణకుమార్, దేవస్థానం ప్రముఖులు కృష్ణమోహన్ డాక్టర్ రామయ్య అన్నారు.ఉండ్రుగొండ లక్ష్మీనర్సింహాస్వామి దేవస్థానం పరిసర ప్రాంతాలలో సూర్యాపేట గ్రీన్ క్లబ్ సభ్యులు సుమారు 35 మంది అధ్యక్షులు ముప్పారపు నరేందర్ ఆధ్వర్యంలో ధరిత్రి దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ వినియోగం వల్ల సమాజానికి జరుగుతున్న అనర్థాల గురించి వివరిస్తూ ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ కార్యదర్శి తోట కిరణ్, కోశాధికారి ఉప్పల శ్రవణ్,సభ్యులు సుధాకర్,పీవీసీ మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహాదేవ్, డీఎస్వీ శర్మ, ఉప్పలశ్రీదేవి, డాక్టర్ సుధీర్, అంజన్‌ప్రసాద్,ఉపేంద్రాచారి, కృష్ణమూర్తి, హేమమాలిని, సువర్ణలక్ష్మీ, బంగారుపద్మ రజిని, చివ్వెంల ఎంపీఓ గోపి, కార్యదర్శి కవిత, గ్రామపంచాయతీ సిబ్బంది సాగర్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

అకాలవర్షానికి పంటనష్టం,తడిసిన ధాన్యం

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

రబీ సీజన్ వరిపంటపై వరుణుడు కన్నెర్ర చేశాడు.చేతికొచ్చిన వరిపైరు, ధాన్యం అకాల వర్షానికి తీవ్ర నష్టం కలిగించింది.శుక్రవారం రాత్రి కురిసిన వర్షం గాలి దుమారంతో వంట పొలాలు పాడయ్యాయి.కోతలు ప్రారంభమై 20 రోజులైనప్పటికీ ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించారు.కొనుగోలుకేంద్రాలను ప్రారంభించినప్పటికీ అధికారులు కాంటాలు వేయడంలో నిర్లక్ష్యం చేశారు.దీంతో అకాలవర్షానికి వరిధాన్యం తడిసింది.మండలంలో 14 ఐకేపీకేంద్రాలు,నాలుగు పీఏసీఎస్‌కేంద్రాలు, నాబార్డు ఆధ్వర్యంలో రెండు కేంద్రాలను ప్రారంభించారు.పాతర్లపహాడ్,కందగట్ల కొనుగోలుకేంద్రాల్లో 3000 బస్తాలు మాత్రమే కాంటావేశారు.ఏ ఒక్క కొనుగోలు కేంద్రాలలో నేటికీ కాంటాలు ప్రారంభించకపోవడం గమనార్హం.దీంతో రైతులు ఎప్పుడు అకాల వర్షాలు వస్తాయోనన్న భయంతో ఆందోళనకు గురవుతున్నారు.వ్యవసాయ అధికారులు తేమ పరిశీలన దాదాపు పూర్తి చేశారు.మండంలోని కందగట్ల, నెమ్మికల్, మంగలితండాలో కొనుగోలుకేంద్రాలను శనివారం తహసీల్దార్ పుష్ప పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం మంజుల, ఏఓ దివ్య, సీసీలు చందు, నగేష్ పాల్గొన్నారు.

నాగారం : మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో శుక్రవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం పడింది.అకాల వర్షానికి ధాన్యపు కొనుగోలుకేంద్రాలలో ఉన్న ధాన్యం తడిసి ముద్దైంది. పస్తాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్‌స్తంభాలు కూలి జనం అస్తవ్యస్తం అయ్యారు.

అకాల వర్షాలు,పిడుగులతో రైతులు,ప్రజలు బెంబేలు

మద్దిరాల: శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా కురిసిన వర్షం,పిడుగులతో మండల ప్రజలు బెంబేలు చెందారు. వివరాల్లోకి వెళితే మండలకేంద్రంతో పాటు రెడ్డిగుడెం, కుక్కడం ఆవాస ప్రాంతమైన దస్రు తండాలో శుక్రవారం రాత్రి పిడుగులు పడి జనం భయాందోళనకు గురయ్యారు. ఒక్కరెడ్డిగుడెం గ్రామంలోనే మూడు చోట్ల పిడుగులు పడి కొబ్బరిచెట్లు,తాటిచెట్లు దగ్ధమయ్యాయి. పురోహితులు బండపల్లి విజయేందర్‌చారి ఇంట్లో వేపుగా పెరిగిన కొబ్బరిచెట్టుపై పిడుగు పడటంతో గంటల తరబడి మంటలు చెలరేగాయి.అదేవిధంగా ఏనుగుతల శ్యాంబాబు వ్యవసాయ క్షేత్రంలో, దస్రుతండాలో దరావత్ సైదులు ఇంటి దగ్గర ఉన్న తాటిచెట్లపై పిడుగులు పడి భయాందోళనకు గురయ్యారని పలువురు అనుకుంటున్నారు.మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలుకేంద్రాలలో వరిధాన్యం తడిసి ముద్దైనసంఘటనలు చోటుచేసుకున్నాయి.వరి కోయని పొలాలు ఈదురుగాలులకు రాలిపోయాయని



మద్దిరాలలో..



ఆత్మకూర్‌ఎస్‌లో...

ఆవేదన చెందుతున్నారు.అదేవిధంగా మామిడి రైతులకు తీరని దుఃఖం వాటిల్లినట్లు తెలిపారు. ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వేడుకున్నారు.



నాగారంలో...

ఘనంగా రంజాన్ వేడుకలు



నవతెలంగాణ -భువనగిరి

రంజాన్ పండుగ పురస్కరించుకొని పట్టణంలో ని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు శనివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి , డిసిసి అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వేరు వేరు గా హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతసామరస్యం పాటించే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం అన్నారు. సోదరభావం తో కలిసి మెలిసి ఉండాలన్నారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ద్వీ చక్ర వాహనం పై ముస్లిం సోదరుల ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ



సమితి కన్వీనర్ కొలుపుల అమరేందర్, కాంగ్రెస్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, పోత్నక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : భారత దేశం లౌకిక దేశమని, ఒకరి మతాన్ని ఒకరు గౌరవిస్తూ ప్రజలు కలిసి మెలిసి జీవించాలని ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం భువనగిరి మండలం అనాజిపురం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు ఎం డి అజార్ ఇంటికి ఇఫ్తార్ విందు కు వచ్చిన ఆయన గ్రామంలోని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తెల్జీరి వెంకటేష్ యాదవ్,షానూర్, మనోజ్, శ్రీకాంత్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో శనివారం ముస్లిమ్‌లు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పట్టణకేంద్రంలోని ఈద్గాలు, మజీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు అలయ్ బలయ్ తీసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ పండుగ వేడుకల్లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పాల్గొని ముస్లిమ్‌లకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లిమ్‌ల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషిచేస్తున్నారని తెలిపారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్‌పార్టీ నాయకురాలు పాల్వాయి స్రవంతి, టీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

ఆలేరుటౌన్ : రంజాన్ పండగ పర్వదినం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ విప్పు, ఆలేరు శాసనసభ్యురాలు, గొంగిడి సునీత, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, సిపిఐఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా. శ్రీరాములు, ఆలేరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ కుడుదుల. నగేష్, బూడిద బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బంధ్రు శోభారాణి



,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శులు జనగాం ఉపేందర్ రెడ్డి, బీర్ల ఐలయ్య, ఆలేరు అసెంబ్లీ కాంటెస్ట్ అభ్యర్థి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి,



ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య , వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, పిఎసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం, వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ మురహరి , సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్, ధూపటి వెంకటేష్ రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా శనివారం ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినం ఈద్-ఉల్-ఫితర్ ను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఈదుర్గ వద్ద ముస్లింలు సమూహిక నమాజ్ చేశారు. అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మదీనా మసీదు కమిటీ అధ్యక్షుడు సయాద్, ఇబ్రహీం అలీ, ఉపాధ్యక్షులు మహమ్మద్ అలీ, షరీఫ్,



ఎండి రసూల్ ,మియా, సెక్రెటరీ కుమార్ ,కోశాధికారి ఎండి.ఆరిపుల మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ హబ్జి, తదితరులు పాల్గొన్నారు.



అండర్ డ్రైయినేజీ, సీసీ రోడ్లకు శంకుస్థాపన

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

పట్టణంలోని నాలుగో వార్డ్‌లో శనివారం రూ.10 లక్షలతో అండర్ డ్రయినేజీ, సీసీ రోడ్ల పనులకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ సుధా హేమెందర్ గౌడ్, వైస్ చైర్మన్ కాటం రాజు, స్థానిక వార్డు కౌన్సిలర్ సీసా విజయలక్ష్మి కృష్ణ, కౌన్సిలర్ బూడిద సురేందర్, మిట్ట వెంకటయ్య, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

24న బీఆర్ఎస్ నియోజక వర్గ ప్లీనరీ

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్

బీఆర్ఎస్ మునుగోడు నియోజకవర్గ స్థాయి ప్లీనరీ సమావేశం ఈ నెల 24 న మునుగోడు లోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరుగుతుందని బీఆర్ఎస్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ ఒక ప్రకటనలో తెలిపారు. మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్లీనరీ సమావేశానికి రాష్ట్ర మంత్రి కేటీఆర్, జగదీష్ రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. మండలంలోని పార్టీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు హాజరుకావాలని కోరారు. అదేవిధంగా మునుగోడు లో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు.

కిష్టన్న విగ్రహిష్కరణ విజయవంతం చేయాలి

నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఈ నెల 23న మండలంలోని కొలనుపాక గ్రామంలో సోమేశ్వర దేవాలయం వెళ్లే దారిలో ఏర్పాటుచేసిన మరి దశ ఉద్యమకారుడు అమరుడు పోలీసు కిష్టన్న విగ్రహావిష్కరణ సభను విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ కోరారు. శనివారం మండలంలోని కొలనుపాక గ్రామంలో పెద్దమ్మ తల్లి గుడి ఆవరణంలో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస్ ,స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. హాజరవుతున్నారని తెలిపారు. ముదిరాజులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గుర్రాల బాలరాజు, తోడేటి నరేందర్, శంకరయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని మొత్తం కొంటాం

నవతెలంగాణ- ఆలేరురూరల్



రైతు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొంటుందని పీఏసీఎస్ చైర్మెన్ మొగలగాని మల్లేశం అన్నారు. శనివారం మండలంలోని గొలను కొండ, టంగుటూరు, శారాజిపేట, కొల్లూరు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి మాట్లాడుతూ వరి మద్దతు ధర ఏ గ్రేడ్ కు 2060 రూపాయలు బి గ్రేడ్ పంటకు 2040 మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, గ్రామ సర్పంచులు కోటగిరి జయమ్మ ,బండ పద్మ పర్వతాలు, కట్ట సమరసింహారెడ్డి ,భైరపాక లక్ష్మి పిఎసిఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం వెంకట పాపిరెడ్డి ,బాకీ శ్రీనివాస్, ఎంపీటీసీ బత్తుల నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కోర కొప్పుల కిష్టయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ ఆరే మల్లేష్ ,బిక్షపతి నాయకులు దూసరి గణేష్, గాజుల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు వికలాంగులకు ఉచిత బస్ పాసులు

నవ తెలంగాణ -వలిగొండ రూరల్

టీఎస్ఆర్టీసీ యాదగిరిగుట్ట డిపో ఆధ్వర్యంలో ఏజేఆర్ ఫౌండేషన్ సహకారంతో వికలాంగులకు ఉచిత సిటీ,డిస్ట్రిక్ పాసులను నేడు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అందజేయనున్నట్టు ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలోపేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని వికలాంగులు వినియోగించుకోవాలని కోరారు.

పూర్ణగిరి దేవాలయ దాతల వివరాలు.. అవినీతిపై సమగ్రవిచారణ చేపట్టాలి

సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్

నవతెలంగాణ -భువనగిరిరూరల్

దేవాలయం ప్రారంభ దశలో మొసలి ఉదయ్ కుమార్ రెడ్డి, సొలిపురం శ్రీకాంత్ రెడ్డి, రావి సురేందర్ రెడ్డి, పరపతి సంఘం అధ్యక్షులు, బత్తిని రాములు గౌడ్, గత సర్పంచ్ , ప్రస్తుత సర్పంచ్ ఎల్లముల శాలిని జంగయ్య యాదవ్, దాతలు, భక్తుల సహకారంతో దేవాలయ నిర్మాణం ప్రారంభించినట్టు సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్యయాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దురుద్దేశంతో పదవీ కాంక్షతో చైర్మెన్ అయి అతికం లక్ష్మీనారాయణ గౌడ్ పురాతన కట్టడాలకు పూతలు పూసి నాణ్యతలేని కట్టడాలను ,సీసీ రోడ్లను వేసి దేవాలయ నిర్మాణం కోసం ఇచ్చిన దాతల డబ్బులను అవినీతికి పాల్పడుతున్న చైర్మన్ వెంటనే తొలగించాలని దేవాదాయ శాఖ అధికారులను ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. నిర్మాణాలు పూర్తి కాకముందే ఎమ్మెల్యేచే ప్రారంభించినట్లుగా శిలాఫలకాలు ఒక నెల తర్వాత పెట్టి. ఎమ్మెల్యేను తప్పుదోవ పట్టించి, అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. డబ్బులు ఇచ్చిన వారి పేర్లు రాయకుండా చైర్మన్ కుటుంబంలోని సభ్యుల అందరి పేర్లు రాసుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా గ్రామస్తుల , భక్తుల, దాతల ఇచ్చిన డబ్బులను హుండీ డబ్బులను వేలం డబ్బులను దేవాదాయ శాఖ వారు సమగ్ర విచారణ చేపట్టి అవినీతి పాల్పడిన చైర్మెన్‌పై చట్టపరమైన చర్య తీసుకోవాలని , భక్తుల సమక్షంలో నూతనచైర్మెన్ ను ఎంపిక చేయాలని కోరారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేర్ పట్టణంలోని, మార్కండేయ నగర్ కాలనీ చెందిన రాంపల్లి అనసూర్య ఇటీవల మృతిచెందింది. కుటుంబాన్ని శనివారం పద్మశాలి చేయూత సభ్యులు డాక్టర్ చింతకింది మురహరి ఆధ్వర్యంలో పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలికి చేయూత సభ్యులు చిక్క శ్రావణ్ కుమార్, వంగరి శివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్, గజ్జల రమేష్, చింతకింది వెంకటేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ**



నవతెలంగాణ -భువనగిరి రూరల్

మే 1నుండి 7వ తేదీ వరకు మేడే ఉత్సవాలను గ్రామ గ్రామాన నిర్వహించి జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు నిచ్చినారు. శనివారం సుందరయ్య భవన్ భువనగిరిలో ఆ పార్టీ భువనగిరి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు 8గంటల పనిదినం కోసం, కార్మిక చట్టాలు, హక్కుల కోసం అనేక పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలు చేసి ఆ హక్కులను సాధించుకుంటే నేడు కేంద్రంలో పరిపాలన చేస్తున్న బీజేపీ మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలు రద్దుచేసి, లేబర్ కోడ్లనుతెచ్చిందన్నారు. బడా పెట్టుబడిదారులకు , బహుళజాతి సంస్థల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలు అన్నింటిని ప్రయివేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తూ అమ్ముతున్న పరిస్థితి ఉన్నదన్నారు. రాజ్యాంగంలో ఉన్న హక్కులను విధులను కాలరాశి మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయడానికి మతోన్మాద బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని ఈ విధానాలకు వ్యతిరేకంగా మేడే సందర్భంగా ఒకటి నుండి ఏడు వరకు గ్రామ గ్రామాన వాడ వాడనా కార్మిక కర్షక ఐక్యతో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తూ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, పాండాల మైసయ్య, మోటె ఎల్లయ్య,ఎల్లంల వెంకటేష్, అబ్దులపురం వెంకటేష్, కొండాపురం యాదగిరి పాల్గొన్నారు.

ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేస్తాం

నవతెలంగాణ -అడ్డగూడూరు



రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎంపీపీ దర్శనాల అంజయ్య, వైస్ ఎంపీపీ దైద పురుషోత్తం రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు చౌళ్ల రామారం , కోటమర్తి , ధర్మారం , డి రేపాక గ్రామాలలో ఐకెపి లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులకు నమ్మి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్ , రైతు సమన్వయ సమితి కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, అడ్డగుడూర్ గ్రామ సర్పంచ్ బాలెమ్మ త్రివేణి, ఎంపీటీసీ పెండేల భారతమ్మ, మాజీ ఎంపీటీసీ జనార్ధన్ రెడ్డి, చౌళ్లరామారం గ్రామ సర్పంచ్ నిమ్మన గోటి జోజి, కోటమర్తి గ్రామ సర్పంచ్ చిప్పలపల్లి బాలు , ధర్మారం సర్పంచ్, రేపాక గ్రామ సర్పంచ్ , ఏ పీ ఓ వెంకటేశ్వర్లు, వి బి కే లు , మహిళా సంఘ బంధాలు, సీసీలు ప్రసాద్, యాదయ్య, అమాలి సంఘాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలేరు పట్టణంలో ఉన్న ఈద్గా వద్ద ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అందరికి కలసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వం ఇస్తానన్న 12శాతం రిజర్వేషన్ మైనార్టీలకు ఈ ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. అనంతరం ఈద్గాకు ప్రహరీ గోడ తన సొంత నిధులతో నిర్మించినందుకు బీర్ల ఐలయ్యను మజీద్ కమిటీ పెద్దలు శాలువా జ్ఞాపకతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు ఎంఏ ఏజాస్, కే వెంకటేశ్వరరాజు, పిఎసిఎస్ డైరెక్టర్ కే. సాగర్ రెడ్డి, మజీద్ కమిటీ సభ్యులు ఉన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -రాజాపేట

మండలంలోని జాల గ్రామానికి చెందిన మొగిలి వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కుటుంబానికి కెమిస్ట్ డ్రగ్గిస్ట్ జిల్లా ఈసీ మెంబర్ నంగునూరు కృష్ణమూర్తి గుప్తా , మెండు భాస్కర్ రెడ్డిలు 50 కిలోల బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో నరేష్ ,రాజు,తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని నిలువరించాలి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



రాజ్యాంగ హక్కులను, రాజ్యాంగ విలువలను కాలరాస్తున్న మతోన్మాద బీజేపీని తెలంగాణలోకి రాకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత వామపక్షవాదులపైనే ఉందని సీపీఐ నల్గొండ జిల్లా కార్యదర్శి, పాదయాత్ర బృందం ఇన్చార్జి నెల్లికంటి సత్యం అన్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర మూడవ రోజు శనివారం మండలంలోని గాంధీ నగర్ తండా గంగ మూల తండా వచ్చే తండా జనగాం ఆరెగూడెం వైర్లపల్లి చిల్లాపురం లచ్చమ్మ గూడెం గ్రామాల్లో కొనసాగింది. వాయిల పెల్లి గ్రామంలో సీపీఐ(ఎం)నాయకులు చింతకాయల నరసింహ, కుక్కల లింగయ్య,కుక్కల అంజయ్య, సిహెచ్ లింగస్వామి,సిహెచ్ సత్తయ్య పాదయాత్ర బృందం సభ్యులకు పూలమాలలు వేసి స్వాగతం పలికి సంపూర్ణ మద్దతు తెలిపారు.సంఘీభావంగా పాదయాత్రలో మాట్లాడారు. మతోన్మాద బీజేపీని తెలంగాణ గడ్డపై అడుగు పట్టకుండా చూడాల్సిన బాధ్యత లౌకిక శక్తుల ప్రథమ కర్తవ్యం గా తీసుకోవాలన్నారు. మునుగోడు నియోజకవర్గం లో నిర్మించ తలపెట్టిన సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బంధం నాయకులు ఆర్.అంజచారి, కె.శ్రీనివాస్,బి.గాలయ్య, బి. నరసింహ, జి.రామచంద్రం, వెంకటేశ్వర్లు, రామలింగం, గిరి రమ, బి.వెంకటేష్, సురేష్, బి.లాలు, ఎం.మురళీకృష్ణ, టీ.జగన్, సిహెచ్. పాండురంగారావు, సిహెచ్.అంజయ్య,కె. సంజీవ తదితరులు పాల్గొన్నారు.

మే నెల 28 నుంచి 31 వరకు శ్రీ కనకదుర్గ మాత ఉత్సవాలు

నవతెలంగాణ -ఆలేరుటౌన్



మే నెల 28 నుంచి 31 తేదీ వరకు ఆలేరు పట్టణంలోని శ్రీ కనకదుర్గ దేవి ఆలయ ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆలేటి రంగన్న, ఆలయ చైర్మెన్ కొలుపుల హరినాథ్ తెలిపారు.శనివారం ఆలయం ఆవరణలో ఆలేరు శ్రీ దుర్గా మాత ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సమక్షంలో శ్రీ రంగన్న పంతులు ఆధ్వర్యంలో మే నెల 28 29 30 31 తేదీలలో శ్రీ దుర్గా మాత ఉత్సవాలను జరిపేందుకు పెద్దల సమక్షంలో నిర్ణయించారు. పుర ప్రముఖులు ప్రజలు పై తేదీలలో శ్రీ దుర్గా మాత వేడుకలను ఘనంగా నిర్వహించుకోటకు సన్నద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు బేతి రాములు, సముద్రాల సత్యం, యేలుగల పాపయ్య ఎలుగల అంజయ్య, నీలం వెంకటస్వామి, కామెటికారి కృష్ణ ,మొరిగాడి బాలరాజు, ఘనగాని రామ్ గౌడ్ ,సముద్రాల కుమార్, వడ్డేమాన్ కిషన్, సీస సత్తయ్య, బింగి నరసింహులు, వడ్డేమాన్ నరేందర్ ,తునికి దశరథ, రమేష్ ,కొరుటూరి ఇస్తారి, నరసింహులు, శ్రీనివాసు పాల్గొన్నారు.

రూ.45 కోట్లు మంజూరు చేయడం హర్షణీయం

నవతెలంగాణ -భూధాన్‌పోచంపల్లి



భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి 45 కోట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రకటించడం హర్షణీయమని ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఫొటోకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోచంపల్లి మండలం అభివృద్ధికి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందే విధంగా కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశం మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పార్టీ సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ కందాల భూపాల్ రెడ్డి కౌన్సిలర్లుటిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

27, 28న మండల స్థాయి శిక్షణా తరగతులు

నవతెలంగాణ- ఆలేరుటౌన్



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఈ నెల 27, 28 వ తేదీలలో ఆలేరు పట్టణ కేంద్రంలోని పద్మావతి గార్డెన్స్ లో జరిగే సీపీఐ(ఎం) ఆలేరు పట్టణ, మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఎక్బాల్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ కార్యకర్తలకు,ప్రజా సంఘాలకు, ప్రజలకు పిలుపునిచ్చారు . మండల కేంద్రంలో శనివారం ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఎం ఏ . ఇక్బాల్ నివాసం ఆవరణలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కుల, మతాల మధ్య చిచ్చు పెడుతూ బీజేపీ రాజకీయంగా లబ్ది పొందుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ సంతలో సరుకుల లాగా అమ్ముతూ , ప్రయివేటు పరం చేస్తూ యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోరిగాడి రమేష్, మహేష్, అజయ్, పిక్క గణేష్, బుగ్గ నవీన్, చెన్న రాజేష్, ఎలుగల శివ, బండ శ్రీను, వడ్డెమాన్ విప్లవ్ పాల్గొన్నారు.

గోపిరెడ్డి మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-మోతె

మండలపరిధిలోని మామిళ్ళగూడెం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కంచరకుంట్ల వెంకటరెడ్డి కుమారుడు గోపిరెడ్డి ఇటీవల హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.శనివారం మండలపరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి గోపిరెడ్డి కుటుంబాన్ని పరా మర్శించడంతో పాటు ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతుని చిత్ర పటానికి పూల మాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు,మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్‌రెడ్డి,నాగిరెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.



ఘనంగా ఎంఎల్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

రష్యాలో కార్మిక వర్గ నియంతృత్వ రాజ్యాన్ని స్థాపించిన ప్రపంచ పీడిత ప్రజల విముక్తి పోరాట యోధుడు,1917 రష్యాలో బోల్షివిక్ విప్లవాన్ని విజయవంతం చేసిన లెనిన్153 వ, జయంతి, సీపీఐ(ఎంఎల్) 154 వ,ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం మండలంలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు.లెనిన్‌కు రెండునిమిషాల మౌనం పాటించి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించరాు.ఈ కార్యక్రమంలో దేగల వెంకటకృష్ణ, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు నల్లగొండ నాగయ్య, గుణగంటి శ్రీను, బోయిని నాగయ్య, చిత్తలూరి కృష్ణ,చల్ల రవీందర్,ముల్కలపల్లి సైదులు,పీఓడబ్ల్యూ కంచర్ల నర్సక్క, కళంచెర్ల శ్రీను, పోతరాజుప్రతాప్,కళంచర్ల, ఎల్లయ్య,కర్రె ఎల్లయ్య, అంజయ్య, ఆడెపు లింగయ్య,వెంకన్న,వీరయ్య,ఐక్యయ్య,బాదే రాములు, సంఘం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

అకాల వర్షం వలన తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ డిమాండ్ చేశారు.శుక్రవారం కురిసిన అకాలవర్షానికి నష్టపోయిన పంటలను, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు.వర్షానికి పంట పొలాల్లో ధాన్యం రాలిపోవడంతో దిగుబడి తగ్గుతుందన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి పది రోజులు దాటినప్పటికీ మండలంలో మొత్తం మీద 2000 క్వింటాళ్ల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసిందన్నారు.ఇదేనా రైతు ప్రభుత్వం అని ప్రశ్నించారు? పది రోజులు దాటినప్పటికీ ఇంకా 16 ఐకేపీ కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించలేదన్నారు.ఐకేపీకేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించడంలో కూడా అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని, అంచనా వేసి రైతులను ఆదుకోవాలన్నారు.షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, కౌలు రైతులకు కూడా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మండలంలో లోని అనేక ప్రాంతాలలో వరి పంట బాగా దెబ్బతిన్నదన్నారు.ఐకేపీ కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు.అన్ని గ్రామాల్లోనూ సంబంధిత అధికారులు పంటనష్టాన్ని అంచనా వేయాలని కోరారు.

25న బీఆర్ఎస్ జెండా పండుగ నిర్వహించాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఈనెల 25న అన్ని గ్రామాల్లోన బీఆర్ఎస్ జెండా పండుగ నిర్వహించాలని బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు దొంగరి యుగంధర్ అన్నారు.మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశాల ప్రకారం మండలంలోని గ్రామాలలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని ఘనంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మామిడి అంజయ్య, పీఏసీఎస్ నాతాల జానకిరాంరెడ్డి,సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు కట్లనాగార్జున, దంతాల వెంకన్న, మామిడి వరంధాములు, చెన్ను సుదర్శన్‌రెడ్డి, జగన్, కిరణ్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపల్ కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శనివారం రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెల రోజులుగా ఉపవాస దీక్షల్లో ఉన్న ముస్లిములు శనివారం రంజాన్ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా తిరుమలగిరి మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్,తిరుమలగిరి ఎస్సై శివకుమార్,ఏఎస్ఐ జగన్మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కే. లక్ష్మయ్య,టీ.రాంబాబు,ఎం.సందీప్ నేత, శ్రీను, నాని, బత్తుల శ్రీనివాస్, కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ఎల్సోజు నరేష్‌తో పాటు పలువురు ముస్లిమ్ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

నూతనకల్: మండలకేంద్రంలో ముస్లిములు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు.ఈద్గాలో ముస్లిం మతగురువు ఆబిద్ మౌలానా నిర్వహించిన



కోదాడలో..

ప్రత్యేక నమాజ్(ప్రార్థనలు) ఉమ్మడి మండలంతో పాటు ఆత్మకూర్ఎస్, మండలపరిధిలోని పాతర్లపాడు, ఇస్తాలపురం, ముక్కుడుదేవులపల్లి గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు పాల్గొన్నారు తెలంగాణ ఎలక్ట్రాన్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు ఇస్మాయిల్ ఈ నమాజ్ లో పాల్గొని ప్రత్యేక నమాజ్ నిర్వహించి మండల ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన మండలంలోని విలేకర్లకు తేనేటి విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘం మండల అధ్యక్షుడు జహంగీర్, కార్యదర్శుడు షకీల్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్:రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని లింగగిరి రోడ్డు నందు గల ఈద్గా వద్ద ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముస్లిం మత పెద్దలు నాయకులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో హుజూర్‌నగర్‌లో ఉన్న ఈద్గాను కోటి రూపాయలతో



హుజూర్‌నగర్‌లో..

అభివృద్ధి చేస్తానన్నారు.ఈద్గా అంటేనే హుజూర్‌నగర్ అని చెప్పుకునే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు.కేసీఆర్ పాలనలో మతసామరసం వెల్లువిరుస్తుందన్నారు.అన్ని మతాలు, కులాలకు సమప్రాధాన్యం కల్పించబడుతుందన్నారు.రంజాన్ సందర్భంగా ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ముస్లిములందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గడియ వెంకట్‌రెడ్డి, బెల్లంకొండ అమర్, ఎస్‌కె.బాజీఉల్లా, తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్:కోదాడ పట్టణం, మండల పరిధిలోని అన్ని గ్రామాలలో రంజాన్ వేడుకలను ముస్లిములు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ పరిధిలోని సాలర్జంగ్‌పేట, మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఈద్గాలో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిముల మత గురువు సామూహిక ప్రార్థనలు చేయించారు.ఈ సందర్భంగా పట్టణంలోని సాలార్జింగ్‌పేటలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఈద్గాలో, కబరస్తాన్‌లో ముస్లిం సోదరులకు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి, వంగవీటి రామారావు,పందిరి నాగిరెడ్డి బీఆర్ఎస్ నాయకులు కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, ఎర్నేని బాబు, మహబూబ్‌జానీ, వనపర్తి లక్ష్మీనారాయణ,బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లుట్ల శ్రీనివాస్, ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు నయీమ్, అల్తాఫ్‌హుస్సేన్,బాషమియా,అబ్బు, ఫయాజ్, మదీనా మిరా,బాగ్దాద్, రహీం, షమీ, సాదిక్, రహీం,పట్టణ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, వెంపటి పద్మా మధుసూదన్, ఖాజా గౌడ్, పాలూరి సత్యనారాయణ, గుడిబండ గ్రామ శాఖ అధ్యక్షులు సలీం, యువ నాయకుడు రఫీ, మాజీ అధ్యక్షులు హసన్ అలీ, నాగేంద్రబాబు,పెండం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: మండలకేంద్రంలో ముస్లిములు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు.ముస్లిములు నూతనవస్త్రాలు ధరించి స్థానిక మిర్యాలగూడ రోడ్డులోని ఈద్గా వద్ద మతపెద్దలతో ప్రత్యేక నమాజ్ చేశారు.అనంతరం ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎస్సై నవీన్‌కుమార్ శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

అర్వపల్లి : మండలకేంద్రంలో రంజాన్ వేడుకలను పురస్కరించుకుని ఈద్గా వద్ద రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, నజీర్‌సాబ్, రషీద్, జహంగీర్, హబీబ్, కో ఆప్షన్ సభ్యులు హమీద్, ఎండి జమాల్, హుస్సేన్, మైబెల్లి, మస్తాన్, యాకుబ్, నిజాం పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండలకేంద్రంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.మండలకేంద్రంలోని బండరామారం ఎక్స్‌రోడ్డు వద్ద గల ఈద్గా వద్ద మండలంలోని ముస్లిం సోదరులందరూ మసీదు మత గురువు మహమ్మద్ అబ్దుల్ ఆహద్ మౌలానా ఆధ్వర్యంలో మండలంలోని గొట్టిపర్తి, వెంపటి, వెలుగుపల్లి, కాశీతండా ,అన్నారం, తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రజలతోపాటు మద్దిరాల మండలం గుమ్మడవెల్లి, రెడ్డిగూడెం ,రామచంద్రపురం గ్రామాలకు చెందిన



తుంగతుర్తిలో...

వందలాది మంది వృద్ధులు యువకులు, చిన్నారులు అనే తారతమ్మ భేదం లేకుండా తెల్లవారుజామునే లేచి పవిత్ర స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి ఈద్గా వద్దకు చేరుకున్నారు. మౌలానా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఖురాన్ పఠనం గావించారు. అనంతరం ఒకరికొకరు ఆ లింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకుడు గుండగాని రాములుగౌడ్,స్థానిక గ్రంథాలయ కమిటీ చైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్, మైనార్టీ నాయకులు ఎండి బాబా షర్ఫుద్దీన్,కో ఆప్షన్ సభ్యుడు బాబా ప్రజలుద్దీన్, ఉస్మాన్, అమీర్,భాషా, అన్వర్, మీరాసాబ్, అల్లి సాబ్, సిద్దిఖ్‌షబ్బీర్,రఫీ, పాషా, నబీ, ఎస్‌కె.లాల్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని మతాలకు సముచిత స్థానం

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న మతసామరస్యం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ముస్లిం మైనార్టీ జిల్లా నాయకులు సయ్యద్ సలీం అన్నారు.రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు అందజేస్తున్న రంజాన్ తోఫాలను పంపిణీ చేసి మాట్లాడారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అన్ని మతాలకు సముచిత స్థానం కల్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



రైతులను ఆదుకోవాలి


నవతెలంగాణ-తుంగతుర్తి

అకాల వర్షాలతో నష్టపోయిన,ఐకేపీ సెంటర్లలో ధాన్యం పోసిన రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నెపర్తిజ్ఞానసుందర్ కోరారు. శుక్రవారం రాత్రి అకాలవర్షాలతో తడిసిన ధాన్యాన్ని, వరి పొలాలను, మామిడి తోటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.గాజులగూడెంలోని ఐకేపీ కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కొనుగోలు కేంద్రాలలో కాంటాలు జాప్యం చేయడం వల్లనే రైతులు నష్టపోయారన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం కాదని రైతులను ముంచే ప్రభుత్వమన్నారు.ఈ కార్యక్రమంలో కొండ రాజు, దేవరపు రమేష్, చందు, గాజుల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందు(ఎస్టీ) నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా రాజేశ్వరరావు

నవతెలంగాణ-సూర్యాపేట

అఖిల భారత కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రిజర్డ్వ్ నియోజకవర్గాల పార్టీ నిర్మాణ కార్యక్రమం ఎల్‌డీఎంఆర్‌సీ అమలు గురించి ఇల్లందు(ఎస్టీ) అసెంబ్లీ నియోజకవర్గానికి కో ఆర్డినేటర్‌గా కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు నియమితులయ్యారు.ఈ సందర్భంగా శనివారం జిల్లాకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తానని పేర్కొన్నారు.తనకు అప్పజెప్పిన ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ఇల్లందు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, బూత్ లెవెల్ నుండి కమిటీలను నియమించి ఎల్‌డీఎంఆర్‌సీ ప్రోగ్రామ్‌ను సమర్ధవంతంగా అమలు చేస్తానని తెలిపారు.తనకు ఈ గురుతరమైన బాధ్యతలు అప్పచెప్పిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేకు, ఎస్‌సీ సెల్ రాజేష్ లిలోతియాకు,కేసీ వేణుగోపాల్‌కు, రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్‌రావ్‌కు, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కు, నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఏఐసీసీ కోఆర్డినేటర్ కొప్పుల రాజుకు, కాంగ్రెస్ ఎస్సీసెల్, ఎస్టీ సెల్ చైర్మెన్లకు,టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అప్పజెప్పిన ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానన్నారు.త్వరలో ఇల్లెందు నియోజకవర్గంలో పర్యటించి అక్కడి నాయకులతో సమావేశమవుతానని పేర్కొన్నారు.



25న బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ప్లీనరీ సమ్మేళనం

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 25న జరిగే బీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి ప్లీనరీ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య. కోరారు.శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మాజీ వైస్‌ఎంపీపీ దొంగరిశ్రీనివాస్, గ్రంథాలయ చైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్, బత్తుల జలంధర్ పాల్గొన్నారు.

శిలాఫలకాలపై డబ్బుల వివరాలు రాకపోవడంపై చైర్మెన్‌ను నిలదీసిన భక్తులు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని స్వయంభూశ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణం సందర్భంగా భక్తులు సహకార అందించగా వారికి సంబంధించిన పూర్తి వివరాలు లేకుండా, అసమగ్రంగా రాయడంపై భక్తులు చైర్మెన్ లక్ష్మీనారాయణ గౌడ్ ను నిలదీశారు. భక్తుల పేర్లు రాసి ఎంత ఇచ్చారో రాకపోవడంపై భక్తులు చింతపంటి లింగం యాదవ్, జక్క పద్మా రెడ్డి, నర్సిరెడ్డి, జంగారెడ్డి, లెంకలపల్లి సురేష్ తో పాటు పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆలయ నిర్మాణం జరిగినప్పుడు శిలాపాల కాలంలో వ్యక్తుల పేర్లతోపాటు డబ్బులు వివరాలు రాసినట్లు గుర్తు చేశారు. కాగా కొంతమంది లక్ష, 50,000, 1,50,000 అందించిన వారి పేర్లు శిలపాలకంలో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఈ విషయంపై చైర్మెన్ వివరణ

శిలాఫలకంపై డబ్బులు వివరాలు రాయడంపై పునరాలోచిస్తామని చైర్మెన్ లక్ష్మీనారాయణ గౌడ్ తెలిపారు.

బీజేపీ ఐటీ సెల్ భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్‌గా ఉదయ్‌కిరణ్

నవతెలంగాణ-ఆలేరు రూరల్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆదేశాల మేరకు బీజేపీ ఐటీ సెల్ బోనగిరి నియోజకవర్గ కో కన్వీనర్ గా మండలంలోని మాటూరు గ్రామానికి చెందిన సుధా గాని ఉదయ్ కిరణ్ ను నియమిస్తున్నట్లు ఆ సెల్ రాష్ట్ర అధ్యక్షులు గురుకుల వెంకటరమణ శనివారం ప్రకటనలో తెలిపారు. తన నియమానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ లకు కృతజ్ఞతలు తెలిపారు.

రూ.10వేల విరాళం అందజేత

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు పిక్క శ్రీనివాస్ శనివారం రూ.10వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వెంటిక మధు ,నాయకులు జాంగిర్, రమేష్ ,ఐలయ్య, గణేష్ అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ-రాజపేట

పట్టణకేంద్రానికి చెందిన కాకల ఐలయ్య జీవన అనారోగ్యంతో మృతిచెందాడు. కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ ప్రోప్రైటర్ కేదారి గౌడ్ 50 కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపేందర్ ,సిద్ధులు, శేఖర్ ఉప్పలయ్య, కమలాకర్ ,కనకయ్య ,ఐలయ్య, భరత్, ఉపేందర్ గౌడ్, ప్రశాంత్ ,ప్రవీణ్ పాల్గొన్నారు.

లెనిన్ జయంతి

నవతెలంగాణ-ఆలేరురూరల్

రష్యాలో కార్మిక వర్గ నియంతృప్త రాజ్యాన్ని స్థాపించిన ప్రపంచ విడత ప్రజల విముక్తి పోరాట యోధుడు కామ్రేడ్ లెనిన్ 153వ జయంతి వేడుకలను సీపీఐ ఎంఎల్ 154 ఆవిర్భావ దినోత్సవం మండలంలోని మందనపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను గ్రామ కమిటీ కార్యదర్శి తమ్మడి అంజయ్య ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు సుంచు యాకోబు ,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్ ,ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్ ,ప్రజా సంఘాల నాయకులు గుండు బిక్షపతి, సీత, శశిరేఖ ,రమేష్ ,రాములు, సత్యనారాయణ, స్వామి, నరేందర్ బాబు, నరసయ్య, అంజయ్య రమేష్ ,బీరయ్య, భాస్కర్ ,కృష్ణ ,ఉదయ్ ,యాదగిరి, మధు ,బాలు తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరాహారదీక్షకు రూ.20వేల విరాళం

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని గత 256 రోజులుగా చేస్తున్న రిలే నిరాహాదీక్షకి కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడియే పెంటయ్య గౌడ్ శనివారం రూ.20వేలు విరాళంగా నిరాహార దీక్ష జేఏసీ కమిటీకి అందజేశారు. ఈ దీక్షకు చల్లురుచిన్నపోచయ్య, కలకుట్లకొమురయ్య కటకంనగేష్, కటకంగణేష్ ,ఎలగందుల శ్రీనివాస్, కటకంశివ, శ్యామలభాస్కర్ సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి గాడి పల్లి శ్రవణ్ ఉపసర్పంచి పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్ ,గుర్రం సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులకు ఫీల్డ్ అసిస్టెంట్లు కరువు

నవతెలంగాణ-అనంతగిరి

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు పని కల్పించేందుకు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కలిపి ఏర్పాటు చేసిన వందరోజుల పనికి మండలంలోని కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు కరువయ్యారు. కొత్త మండలాల ఏర్పాటుకు ముందు మేజర్ గ్రామపంచాయతీలకు ఫీల్డ్ అసిస్టెంట్లుగా ఉన్నవాళ్లే చిన్న గ్రామాలకు కూడా పని చేయించేవారు. కొన్ని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్న కారణాల వల్ల తొలగించడం జరిగింది. కొంతకాలం ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించి గ్రామపంచాయతీ కార్యదర్శులకు బాధ్యతలు అప్పగించడంతో గ్రామానికి అధికారి పనులు చేయించేవారు.ప్రభుత్వం కార్యదర్శులను తొలగించి మళ్లీ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉపాధి హామీ పనులు అప్పగించడంతో పాలారం తండా,మొగలాయి కోట, కొత్త గోల్ తండా, పాత గోల్ తండ గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్ల నియామకాలు చేపట్టలేదు.గ్రామ అభివృద్ధిలో వారు భాగస్వాములు కాకుండా ఇట్లాంటి పనులను అప్పజెప్పి తలకు మించిన పనులను చేయలేక రైతులకు ఉపాధి హామీ కూలీలకు కొంత ఇబ్బందికరంగా ఉందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు అభివృద్ధి చెందాలని విధానం కొరకు కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటుచేసి ప్రయోజనం ఏంటని ప్రజలు



ప్రశ్నిస్తున్నారు.కొత్తగా ఏర్పాటైన గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం ద్వారా ఈ నాలుగు గ్రామాలకు ఒక ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయాలని వివిధ గ్రామాల ఉపాధి కూలీలు కోరుతున్నారు.

ఆటోడ్రైవర్ ఔదార్యం

- ఈద్గాకు ఉచిత ప్రయాణవసతి

నవతెలంగాణ-నల్లగొండ

రంజాన్ పర్వదినం సందర్భంగా నల్లగొండ శివారులోని ఈద్గాకు ప్రత్యేక ప్రార్థనలకు వెళ్లే ముస్లిం సోదరుల కోసం ఓ ఆటో డ్రైవర్ శనివారం తన ఆటోలో ఉచిత ప్రయాణ వసతి కల్పించడం అందరిని ఆకట్టుకుంటుంది. స్థానిక జై జవాన్ ఆటో యూనియన్ అధ్యక్షుడు కే. సైదులు ఈద్గా ప్రార్థనలకు వెళ్లే ముస్లిం సోదరులకు తన ఆటోలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ నిర్ణయం తీసుకొని ఆ విషయాన్ని ఆటోకు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి మరి అందరికీ అర్థమయ్యేలా ప్రదర్శించాడు. ఫ్లెక్సీ ప్రదర్శనతో ఈద్గాకు వెళ్లే ముస్లిం సోదరులు సైదులు ఆటోను తమ ప్రయాణానికి ఎంచుకోవడానికి ఆసక్తి చూపే అవకాశం ఉంది. రంజాన్ రోజు నల్లగొండ పట్టణం నుండి ఈద్గా వరకు ముస్లిం సోదరులను తరలించేందుకు వీలైనన్ని ఎక్కువ ట్రిప్పులు నడుపుతానని సైదులు తెలిపారు.స్వయంగా హిందువు అయినా సైదులు తన ఆటోలో రంజాన్ రోజు ఈద్గా ప్రార్థనలకు వెళ్లే ముస్లిం సోదరులకు ఉచిత ఆటో వసతి కల్పిస్తున్న తీరు పట్ల సర్వత్ర అభినందనలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణకు ప్రత్యేకమైన గంగా జమున తహజీబ్ సంస్కృతికి ఆటో డ్రైవర్ నిర్ణయం అద్దం పడుతోందంటూ సైదులును ప్రశంసిస్తున్నారు.

సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని కొల్లూరు గ్రామంలో చిన్నం లక్ష్మికి సీఎం సహాయ నిధి చెక్కును రూ.14 వేల శనివారం పీఏసీఎస్ చైర్మెన్ మొగలగాని మల్లేశం , బీఆర్ఎస్ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపి రెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ కోర కొప్పుల కిష్టయ్య, వైస్ చైర్మెన్ చంద్రకళ ,గాజుల చెంద్రయ్య, డైరెక్టర్లు మల్లేష్, బిక్షపతి నాయకులు జోగయ్య, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మూడవమహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-రాజపేట

ఈనెల 29, 30 వ తేదీల్లో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని రజక సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ్ కోరారు. శనివారం మండలకేంద్రంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలు జనగామలోని చాకలి ఐలమ్మ ప్రాంగణం వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సీనియర్ నాయకులు పి. సిద్దయ్య ఎస్. సిద్దులు సంగం మధు, జూపల్లి రాములు, వరిమడ్ల కనకయ్య, సంగం స్వామి, ఎస్ కనకయ్య ఐరేని నవీన్ , విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గురుకుల పాఠశాల ఐదోతరగతి ప్రవేశ పరీక్షలు

ఆలేరుటౌన్ : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలకు(వీటి జి సి ఇటి 2023)ఐదవ తరగతిలో ప్రవేశ పరీక్ష ఆదివారం ఆర్‌పిఆర్‌పి పాఠశాల ఆవరణలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శీలం సునీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రవేశపరీక్షకు ఒక గంట ముందు అభ్యర్థులు హాల్‌టికెట్ పెన్నుతో హాజరవ్వాలని విద్యార్థులను కోరారు.

రంజాన్ శుభాకాంక్షలు

చిట్యాలటౌన్ :చిట్యాల పట్టణ కేంద్రంలో పవిత్ర రంజాన్ పండగని పురస్కరించుకొని శనివారం చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ముస్లిం సోదరి సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల సింగిల్ విండో వైస్ చైర్మెన్ మెండే సైదులు, మునిసిపల్ కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, సిలివేరు మౌనిక శేఖర్, కో ఆప్షన్ సభ్యులు ఎమ్డి జమీరుద్దీన్, పట్టణ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, ఎస్ఎంసీ చైర్మెన్ పోలేపల్లి సత్యనారాయణ, చిట్యాల గ్రంధాలయ చైర్మెన్ దాసరి నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

వెలుగు అంజయ్య మృతికి కారణమైన వారిని శిక్షించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి చెందిన రైతు వెలుగు అంజయ్య ముదిరాజ్ హత్య వెనుకాల ఉన్న దుండగులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ముదిరాజ్ సంఘం ఐక్య వేదిక జిల్లా నాయకులు చొప్పరి శోభన్ డిమాండ్ చేశారు.శనివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రైతు అంజయ్య భూమిపై అధికార పార్టీ నాయకుల కన్నుపడిందని ఆరోపించారు.పలుమార్లు కబ్జా చేసేందుకు అతన్ని బెదిరించారని, వినకపోవడంతో అతడిని చంపేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు యత్నిస్తున్నారన్నారు.అధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టి దోషులని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.

ఘనంగా వేణారెడ్డి పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట

టీపీసీసీ డెలిగేట్ సభ్యులు కొప్పుల వేణారెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం హైదరాబాద్‌లోని నివాసంలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్ పోలగాని బాలుగౌడ్, డీసీసీ కార్యదర్శులు నాగులవాసు, చెరుకు రాము, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగెళ్ల కర్నాకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు మిద్దె కిరణ్, గునగంటి సైదులుగౌడ్, 25వ వార్డు ఇన్‌చార్జి కోడి శివయాదవ్, 24వ వార్డు అధ్యక్షుడు నల్లమాద సైదులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జంగాలు సేవలు మరువలేనివి

నవతెలంగాణ- వలిగొండ

మలిదశ తెలంగాణ ఉద్యమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ మారగోని జంగాలు గౌడ్ సేవలు మరువలేనివని మాజీ జెడ్పీటీసీ మొగుళ్ళ శ్రీనివాస్ కొనియాడారు. శనివారం జంగాలు గౌడ్ రెండవ వర్ధంతి వలిగొండ మండల కేంద్రంలో స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాలుచం రమేష్ సింగిల్ విండో చైర్మెన్ సురకంటి వెంకట్ రెడ్డి క్రిస్టోఫర్ బంధారపు లింగస్వామి సీ రోజు శ్రీరాములు మైసూర్ల సురేష్ ఉప సర్పంచ్ మై షో ల మత్స్యగిరి ఐటిపావుల సత్యనారాయణ మాధశంకర్ కళ్లెం మారయ్య తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని రామన్నగూడెం గ్రామంలో దొరపల్లి అర్వపల్లి జ్ఞాపకార్థంగా చలివేంద్రాన్ని దొరపల్లి మధు ప్రారంభించారు.తన తండ్రి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేశానన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామనాయకులు రమావత్ బీముడు, కంచర్లపాండు, తవిటి సైదులు, తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు,వంగూరి నరేష్, బొల్లోజు నాగార్జున, పోల్దాస్ జానయ్య, శ్రీరాముల సంపత్, జడ గణేష్, జూలూరి వెంకన్న, గుగ్గిళ్ల నాగయ్య పాల్గొన్నారు.

మానవీయ విలువల పరిమళం ఈద్-ఉల్-ఫితర్

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మానవీయ విలువల పరిమళం ఈద్ -ఉల్ -ఫితర్ అని ఎమ్మార్వో పాండునాయక్, ఎంపీపీ భగవాన్ నాయక్ ,సర్పంచ్ శ్రవణ్ కుమార్ రెడ్డిలు అన్నారు. పవిత్ర రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసే శిబిరం వద్ద ముస్లిం సోదరులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండ కోఆప్షన్ సభ్యులు ఎస్కే రహీం ,ముస్లిం పెద్దలు షేక్ సాహెబ్ అలి, షంషోద్దిన్ ,మహమ్మద్ హుస్సేన్ ,రసూల్,ఎండి సుబాన్ , ఎస్కే సుబాన్ మస్తాన్ ,ఇబ్రహీం , అబ్దుల్లా , కమాల్ పాల్గొన్నారు.

ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలుకేంద్రాలలో విక్రయించాలి

దేవరకొండ: రైతులు పండించిన వరిని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని కొండ భీమనపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, స్థానిక సర్పంచ్ మునుకుంట్ల విద్యావతి వెంకటరెడ్డి, మారుపాకుల సురేష్ గౌడ్, కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, కడారి తిరుపతయ్య, నేనావత్ కళ్యాణ్, దస్రు నాయక్, చంద్రయ్య విజయ్, దినాకర్ ,కడారి మల్లేష్ పాల్గొన్నారు.

వాతావరణ మార్పుతో రైతుల ఆందోళన

- ఉదయం ఎండ రాత్రి కి కారు మబ్బులు
- కల్లాల వద్ద పడికాపులు కాస్తున్న రైతులు
- ముమ్మరంగా కొనసాగుతున్న వరి కోతలు
- ఏ రాత్రికి ఏమి జరుగుతుందో అని ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో రైతుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. శుక్రవారం భానుడు వెనకడుగు వేయటం మబ్బులు మేఘావృతమయ్యాయి. రబీలో సాగు చేసిన వరి ధాన్యం రోడ్లపై దాన్యం పంట పెద్ద ఎత్తున చేతు కంటే సమయం ఆసన్నమైంది. మండల కేంద్రంలో గత పది రోజుల నుండి వరి కోతల ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు మరికొన్ని గ్రామాల్లో ఇంకా ప్రారంభం చేయాల్సి ఉన్నది. మరికొన్ని కేంద్రాల్లో అధికారులు అధికారికంగా ప్రారంభించినప్పటికీ నేటి వరకు కొనుగోలు కేంద్రాల వద్ద సరైన సదుపాయాలు సమకూర్చడంలో అధికారులు విఫలమయ్యారు. పలువురు పేర్కొంటున్నారు. శుక్రవారం రాత్రి ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో ఆకాశం మేఘవృతం కావడంతో రైతుల కంట కునుకు లేకుండా చేసింది. గత నాలుగు రోజుల నుండి



మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంతో రైతులు చేతికి ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టారు. అమ్ముకుందామని దశలో చేతి కందిన పంట నేల రాలుతుందేమో అని మరోపక్క చేతికి అందిన ధాన్యం తడిసి ముద్దయి రంగు మారుతుందేమోనని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. రాత్రి రైతులు పడరాన్ని పాట్లు పడుతున్నారు. రోడ్ల పక్కన ఆరబోసిన ధాన్యం తడవకుండా చేసేందుకు రైతు కుటుంబంలో చిన్నాచితక వృద్ధులు అనే తేడా లేకుండా రైతుల కుటుంబ సభ్యులు అందరూ రోడ్డుపై చేరి ధాన్యాన్ని కుప్పలు చేసి పట్టాల తప్పే ప్రయత్నాలు చేశారు. చిన్నాచితక వర్షాలతో వరుణ దేవుడు సరిపెట్టుకుంటే రైతులు ఊపిరి పీల్చుకుంటారు. వరుణ దేవుడు కన్నెర చేస్తే రైతులకు తీవ్ర నష్టం చేకూరుతుంది. ఇప్పటికే వరి కోత యంత్రాలతో వరి కోతలు పూర్తి చేస్తున్నారు. ఉదయం నుండి వర్షం పడే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ సాగు చేసిన పంటను కోత కోసి కుప్పలు పోస్తే ఎంతోకొంత పంటను దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ధాన్యం రోడ్లపై కుప్పలు పోయి వద్దంటూ మరోపక్క అధికారులు న్యాయస్థానాలు హెచ్చరిస్తున్నాయి. రైతులకు ధాన్యం ఆరబోసే సదుపాయం లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో రోడ్లపైనే ధాన్యం ఆరబోస్తున్నారు.

రైతులకు అందని బీమా..

భారతదేశంలో ప్రతి వస్తువుకు బీమా సౌకర్యం కల్పిస్తున్నారు. నష్టపరిహాన్ని బీమా సంస్థలు అందిస్తున్నాయి. పంట బీమా వచ్చేసరికి బీమా కంపెనీలు ఎన్నో నిబంధనలు ఏర్పాటుచేసి రైతులకు బీమా సొమ్ము చెల్లింపుల్లో కుచ్చుటోపి పెడుతున్నారు. పంటల బీమా పేరిట రైతుల వద్ద ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. పంట బీమా రైతులకు అందడం లేదనేది జగమెరిగిన సత్యం. మార్కెట్లో ప్రతి ఒక వ్యాపారి ప్రతి ఒక్క వస్తువుకు బీమా చేసినప్పుడు వ్యాపారి ధీమాగా ఉంటాడు. పంట బీమా విషయానికి వచ్చేటప్పటికి భీమా కంపెనీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తిస్తున్నాయి. రాబోయే రోజుల్లో పంట బీమాలపై రైతు నాయకులు ఆధ్వర్యంలో దేశంలో రైతు ఉద్యమాలు చేపట్టాల్సిన సమయం ఆసన్నమైనదని పలువురు రైతు నాయకులు పలుసార్లు హెచ్చరిస్తున్నారు.

రేపు బీఆర్ఎస్ ప్లీనరీ

నవతెలంగాణ-మర్రిగూడ

పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని రేపు మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఉదయం10 గంటలకు బీఆర్ఎస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ స్థాయి ప్లీనరీ సమావేశం నిర్వహిస్తున్నట్టు శనివారం మర్రిగూడ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరవుతారని, అదే రోజు మంత్రి చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి మర్రిగూడ మండలం నుండి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-దేవరకొండ

బోరు బండి వాహనం, బైకు ఢీకొని యువకుడు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని మైనంపల్లి బ్రిడ్జి సమీపంలో శనివారం జరిగింది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం డిండి మండలం గోన బోయినపల్లి గ్రామానికి చెందిన జినుకుంట్ల రాఘవ్, రగడం పల్లి కుమార్ ద్విచక్ర వాహనంపై దేవరకొండకు వస్తుండగా, దేవరకొండ నుండి దిండి రోడ్డులో వెళ్తున్న బోరు బండి వాహనం మైనంపల్లి బ్రిడ్జి సమీపంలో బైకు బోర్ బండిని ఢీకొనడంతో రగడపల్లి కుమార్(19) అక్కడికక్కడే మృతి చెందాడు. రాఘవ్ తీవ్ర గాయాలు కావడంతో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించారు. కుమార్ దేవరకొండ లోని మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. రాఘవ్ పెయింటింగ్ పనిచేస్తున్నాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌చార్జి సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సతీష్, తెలిపారు.

పాదయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మర్రిగూడ

మునుగోడు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికై సీపీఐ చేపట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి అన్నారు. శనివారం మర్రిగూడ మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆధ్వర్యంలో పాదయాత్ర నేడు మర్రిగూడ మండలంలోని కొట్టాల గ్రామానికి చేరుకుంటుందని, సిపిఐ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఎరుకలు నిరంజన్ గౌడ్, ఉపాధ్యక్షులు బూడిద సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆరవ రోజు వీఓఏల సమ్మె

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలో ఐకేపీ, వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం ఆరవ రోజుకు చేరుకుంది. రంజాన్ పండుగ దినమైన వీఓఎలు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు చంద్రకళ, మంజుల, పాప చారి, పురుషోత్తం, సిరియాల, శిరీష, శోభ, పద్మ, భీమ్జి, వనజ,సునంద, యాదమ్మ, విజయ, సరిత, కవిత, శాంతి, సుమలత, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

లెనిన్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్

రష్యాలో బోల్చివిక్ విప్లవాన్ని విజయవంతం చేసిన లెనిన్ 153వ జయంతి, సీపీఐ ఎంఎల్ 154వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ జిల్లా సీనియర్ నాయకులు రాయి కృష్ణ, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రజాసంఘాల నాయకులు గద్దపాటి శంకర్ మామిడి వెంకటేశ్వర్లు చేరుకు సైదులు సిహెచ్ మహేష్ వడ్డే నవీన్ కొప్పుల ధనంజయ శ్రీను పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలిన

నవతెలంగాణ-చిట్యాలటౌన్

అకాల వర్షం కారణంగా చిట్యాల మండల పరిధిలోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు కోసం ఉంచిన వరి ధాన్యాన్ని చిట్యాల తహసీల్దారు జక్కర్తి శ్రీనివాసులు శనివారం పరిశీలించారు. ధాన్యానికి ఎలాంటి నష్టం జరగలేదని, రైస్ మిల్లర్స్‌తో మాట్లాడి ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం దిగుమతి చేసుకోవడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నేడు, రేపు వేగవంతంగా ధాన్యం కొనుగోలు జరపాలని ఆదేశించారు.

డిండి : రైతులు ఆరు నెలలు కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాలలో అమ్మేందుకు తీసుకురాగా శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిపోయినవి. విషయం తెలుసుకున్న డిండి తహసీల్దార్ చంద్రశేఖర్ ధాన్యం కొనుగోలు కేంద్రంను శనివారం సందర్శించి పరిశీలించారు. ధాన్యం తడిసిపోవటం వలన తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి దిగులు చెందాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. రైతులకు టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, వంగాల బాల్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల రిజర్వేషన్ ఏమైంది..?

- రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- విలేకరుల సమావేశంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తానన్న కేసీఆర్ మాటలు ఏమైందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు మాజీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు. శనివారం రంజాన్ పర్వదినం సందర్భంగా నల్లగొండ పట్టణంలోని మునుగోడు రోడ్డులో గల ఈద్గాలో ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపి అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సచార్ కమిటీ నివేదిక ప్రకారం ముస్లింలలో 98 శాతం పేదవాళ్లు ఉన్నారని తెలిసి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 4 శాతం రిజర్వేషన్ ఇచ్చాం. సుప్రీంకోర్టు ఒప్పుకోకుంటే రిజర్వేషన్ కోసం పోరాడి సాధించుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలిపారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..తమ హయాంలో వంటగ్యాస్‌ను రూ.500 కే అందిస్తామని హామీ ఇచ్చారు. భట్టి విక్రమార్క పాదయాత్రలో భాగంగా నల్గొండలో భారీ సభ నిర్వహిస్తామని సభకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీని ఆహ్వానించామని పేర్కొన్నారు.

రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-కేతేపల్లి

అకాల వర్షానికి వరి ధాన్యం తడవకుండా ఉండేందుకు రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి బీ.పురుషోత్తం చెప్పారు. శనివారం మండల పరిధిలో ఉన్న యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో పురుషోత్తం మాట్లాడుతూ శుక్రవారం రాత్రి వచ్చిన వర్షాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటలు వేసిన బస్తాలు పాక్షికంగా తడిశాయని, వాటిని ఆరబెట్టవలసినదిగా సెంటర్ నిర్వాహకులకు, రైతులకు తెలియజేశారు. అలాగే రాబోయే 2-3 రోజులు కూడా వర్ష సూచన ఉంది కావున రైతులు అందరు కూడా అకాల వర్షాలకు తమ ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎన్ మధుసూదన్‌రెడ్డి, ఏఈఓ బాలరాజు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.



షరతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్

అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ డిమాండ్ చేశారు. శనివారం నకిరేకల్ పట్టణంలో అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి 20 రోజులైనా కొనుగోలు చేయకపోవడంతో తడిసిపోయిందని మహిళా రైతులు ఆవేదన వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఆయన వెంట కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ , మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, నాయకులు వంటెపాక నక్షత్, పందిరి సతీష్ , చెరుపల్లి సైదులు, పశుపతి , దైద సురేష్ పాల్గొన్నారు.

పెరిక కుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

నవతెలంగాణ-నాంపల్లి

ఈనెల 23 న చింతపల్లి మండలం, మాల్ వెంకటేశ్వర్ నగర్‌లోని ఊర యాదయ్య గార్డెన్‌లో నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షులు అంగిరేకుల గోవర్ధన్ అధ్యక్షతన జరగనున్న దేవరకొండ, మునుగోడు నియోజకవర్గ పెరిక కుల ఆత్మీయత సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ అంగిరేకుల పాండు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, జుట్టు కొండ సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మెన్ సూర్యాపేట, కోదాడ మున్సిపల్ చైర్మెన్ శిరీష లక్ష్మీనారాయణ, పెరిక హాస్టల్ హైదరాబాద్ అధ్యక్షులు అంగిరేకుల నాగార్జున, జిల్లా అధ్యక్షులు ముత్తినేని శ్యాంసుందర్, ఇంచార్జ్ అంగిరేకుల నాగభూషణమ్ హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ 8వ వార్డు చెందిన జిట్ట చిన్ననర్సమ్మ దశదినకర్మకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం రూ.5 వేల ఆర్థిక సహాయం పంపించారు. మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ స్థానిక నాయకులతో కలిసి నగదును మృతురాలి కుటుంబ సభ్యులకు శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, తాడూరు చంద్రం,కూరెళ్ళ యాదయ్య, నూతి సైదులు, జిట్ట భిక్షం, కొసనం అశోక్, కొల్లోజు శ్రీను, అమరోజు నవీన్ పాల్గొన్నారు.

రంజాన్ ఆధ్యాత్మికతను పెంపొందిస్తుంది

నవతెలంగాణ-దేవరకొండ

రంజాన్ పండుగ ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం పట్టణ శివారులోని మైనంపల్లి ఈద్గా వద్ద ముస్లిం మైనార్టీలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవ ప్రార్థనలు ,ఉపవాస దీక్షలు ,జీవనశైలిని మారుస్తుందని పేర్కొన్నారు. అందరికీ అల్లా దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, వైస్ చైర్మన్ మహమ్మద్ రహత్ అలీ, ఎంపీపీ నల్లగా సు జాన్ యాదవ్, జెడ్పిటిసి మారు పాకుల అరుణ సురేష్ గౌడ్, పి ఏ ఎసిస్ చైర్మన్ పల్ల ప్రవీణ్ రెడ్డి, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, సిరందాసు కృష్ణయ్య, వడ్త్యా దేవేందర్ నాయక్, బొడ్డు గోపాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : రంజాన్ పర్వదిన సందర్భంగా నాంపల్లి మండలంలో శనివారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పసునూరు గ్రామంలో ఈద్గా వద్ద నాంపల్లి జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో నాగుల చెరువు సమీపంలోని ఈద్గ వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల కో ఆప్షన్ సభ్యులు అబ్బాస్, ఎండి షర్ఫుద్దీన్, ఎస్.కె చాంద్ పాషా, ఖైరత్ జానీ, జినుకల నరేష్, జానీ, మాదవ రెడ్డి, వెంకన్న, వెంకటయ్య గౌడ్, ఆంజనేయులు, అంజి, జానీ, ఖాదర్, వజీర్, మోహిన్, కిశోర్, దేవయ్య , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు


దేవరకొండ

శనివారం ఉదయం ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు, ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, వేదాసు వెంకయ్య, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య, మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్, ప్రజా పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నూనె వెంకటస్వామి వేరువేరుగా ముస్లిం సోదరులను కలిసి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట జెడ్పీటీసీ మాద దనలక్ష్మి నగేష్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని చిట్యాల మండల కేంద్రంలో శనివారం సీపీఐ(ఎం) నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. పవిత్రంగా భక్తి శ్రద్ధలతో ఈద్గా వద్ద పార్దనలు చేసిన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మండల నాయకులు శీలా రాజయ్య, రుద్రారపు పెద్దులు, ఏళ్ళ మారయ్య, కడగంచి నర్సింహ, జిట్ట స్వామి, తీగల క్రిష్ణయ్య, సీపీఐ మండల నాయకులు షరీఫ్, మైనారిటీ నాయకులు బషీర్, జావీద్, జహంగీర్, సలీం, విద్యా కమిటీ చైర్మెన్ పోలేపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : ముస్లిం సోదరులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజుయాదవ్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం గుండ్లపల్లి ఎక్స్ రోడ్డు దగ్గర ఉన్న దర్గాకు వెళ్లి రంజాన్ ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు.


నల్లగొండ రూరల్

సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మెన్ డాక్టర్ కేశవ్

రంజాన్ పండుగ సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మెన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు నల్లగొండ పట్టణం ఈద్గాలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈద్గాలోని దర్గా చైర్మెన్ అహ్మద్ కేశవులుని ఘనంగా సన్మానించారు.

కేతపల్లి : కేతపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ముస్లింలు శనివారం రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఈద్గా వద్ద ముస్లిం మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరు ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొర్లపాడు గ్రామంలోని ఈద్గా వద్ద జరిగిన కార్యక్రమంలో మైనారిటీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ యూసఫ్ జానీ నాయకులు సయ్యద్ ఇబ్రహీం నాజం అలీ పలువురు మత పెద్దలు పాల్గొన్నారు.



దేశ ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ

నవతెలంగాణ-దేవరకొండ

ప్రతినిత్యం అబద్ధాలు చెబుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల నిరసిస్తూ ఇంటింటికి సీపీఐ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఏడవ రోజు శనివారం మండలంలోని కమలాపూర్ గ్రామం నుంచి ప్రారంభమైన ప్రచార పాదయాత్ర ముదిగొండ, కుర్ర దేవుల తండా, జటావత్ తండా, కుర్ర తండా, చీమలకుంట తండా, వర్త్య తండా, ఎర్ర భాగ్య తండా, అచ్చమ్మ కుంట తండా, బాన్యవత్ తండా, రోడ్ల బండ తండా, సూర్య తండా, కట్ట కొమ్ము తండా, మిషన్ కాంపౌండ్, కొండ భీమనపల్లి, గిరిజా నగర్ తండా, దాడి తండా, గోనె ధర్మ తండా, సపావట్ తండా, తూర్పు పల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా బీజేపీ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనద్దీన్, ఎస్. కనకాచారి ,రామస్వామి, సుదర్శన్ రెడ్డి, శైలేష్, యాదయ్య, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, కిన్నెర యాదయ్య వెంకట రాములు, మల్లయ్య, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్లీనరీని జయప్రదం చేయండి

ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

ఈనెల 24న మునుగోడు మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే మునుగోడు నియోజకవర్గ బీఆర్ఎస్ ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కోరారు. శనివారం ఆయన ప్లీనరీ సమావేశ స్థలాన్ని పరిశీలించి మాట్లాడారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంను ప్రారంభించేందుకు విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండ పురుషోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్, పట్టణ అధ్యక్షులు రావిరాల కుమారస్వామి, మునుగోడు వార్డు సభ్యులు ఎడవెల్లి సత్యవతి సురేష్, బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన నాయకులు పెరమళ్ళ ప్రణయ్, ఏర్పుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

చేతబడి నెపంతో వ్యక్తిపై దాడి

స్తంభానికి కట్టేసి కొట్టిన వైనం

నవతెలంగాణ-నల్లగొండ



భూ తగాదాలను మనసులో పెట్టుకొని మంత్రాల నెపంతో ఓ వ్యక్తిపై దాడి చేసిన ఘటన జిల్లాలోని గుర్రంపోడు మండలంలో శనివారం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గుర్రంపోడు మండలం కొత్తలాపురం గ్రామానికి చెందిన చామకూరి సత్తయ్య వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి మొదటి భార్య చనిపోగా రెండవ భార్య తనతో ఘర్షణ పడి వెళ్లిపోగా ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న కుమారుడు తన వద్దే ఉంటున్నాడు. అయితే గత ఏడాది తన భూమి పక్కన ఉన్న మూడు గుంటల భూమిని కొంతమంది వ్యక్తులు కొనుగోలు చేసే విషయంలో ఇరు వర్గాలకు సాకేతలూపించడం జరిగింది. భూమి కొనుగోలు విషయంలో పేచి పెట్టాడని కక్షతోని అదే గ్రామానికి చెందిన చామకూరి చంద్రమౌళి, చామకూరి రఘు, చామకూరి శివ, చామకూరి కవిత, చామకూరి రూప, చామకూరి యాదమ్మలు చామకూరి సత్తయ్య పై మంత్రాలు చేస్తున్నాడని నేపాన్ని నెట్టి శనివారం విచక్షణ రహితంగా రాళ్లు కర్రలతో దాడి చేశారని వాపోయాడు. ఈ ఘటనలో తీవ్ర గాయాలు రక్తమోడుతూ చామకూరి సత్తయ్య జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసేందుకు పోలీస్ హెడ్ క్వార్టర్‌కు తన కుమారుడితో కలిసి వచ్చాడు. ఈ విషయంపై పోలీసులు వెంటనే విచారణ జరిపి దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు సత్తయ్యతో పాటు అతని కుమారుడు కోరుతున్నారు. ఈ ఘనటపై గుర్రంపోడు ఎస్ఐ శివప్రసాద్‌ను వివరణ కోరగా చామకూరి సత్తయ్య ఫిర్యాదుపై వాస్తవం లేదు. రాత్రి సమయంలో మద్యం సేవించి చంద్రమౌళి కుటుంబాన్ని నానా బూతులు తిడుతూ ఇష్టం వచ్చిన రీతిలో దుర్భషలాడినట్లు తెలిసింది. సత్తయ్య ఘటన జరిగిన తర్వాత కూడా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయలేదు. డయల్ 100 కు కాల్ వస్తే గ్రామానికి వెళ్లి తమ సిబ్బంది విచారణ చేయడం జరిగిందని, సత్తయ్య ఆడవాళ్లతో అసభ్యంగా ప్రవర్తించడంతోనే ఆయనపై దాడి జరిగినట్లు తెలిసింది. ఆస్పత్రిలో చూపించుకుని రమ్మని చెబితే కనిపించకుండా పోయాడని, ఫిర్యాదు చేస్తే విచారణ చేసి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించండి

నవతెలంగాణ-నకిరేకల్

కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొచ్చిన రైతులు అకాల వర్షాలతో నష్టపోతున్నారని, వారికి అవగాహన కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య విమర్శించారు. శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని శనివారం పరిశీలించి మాట్లాడారు.అకాల వర్షాల కారణంగా మార్కెట్‌లో ధాన్యం పోసిన నష్టపోయిన నకిరేకల్ నియోజకవర్గం రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని మ్యాచర్ తో సంబంధం లేకుండా ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలికేట్ సుంకరబోయిన నర్సింహ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న, రాఘవరెడ్డి, యాస కర్ణాకర్ రెడ్డి, బొప్పని యాదగిరి, పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, కొండ అంజమ్మ, సురిగి జ్యోతి, ప్రసాద్, కిరణ్, తిరుమలేష్, ఆవుల వేణు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండలంలో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం తహశీల్దార్ కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని ఎగుమతి చేసేందుకు రైస్ మిల్లు నిర్వాహకులతో ఫోన్లో మాట్లాడినట్లు తెలిపారు.



అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-నకిరేకల్

సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేతపల్లి మండలం బొప్పారం గ్రామ సర్పంచ్ కర్ర ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి 30 మంది నాయకులు చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిలో దుర్గం దుర్గయ్య, దుర్గం కృష్ణ, బట్ట సైదులు, దుర్గం అనంతమ్మ, బట్ట విజయ్, బట్ట మల్లమ్మ గొల్లం లింగమ్మ తదితరులు ఉన్నారు.